విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శుక్రవారం 10 అక్టోబరు 2025 8 పేజీలు

అడ్డూ అదుపులేని
రేషన్ మాఫియా!

- అధికారుల, ప్రజా ప్రతినిధుల అండదండలతో రెచ్చిపోతున్న కేటుగాళ్లు
- పేదల బియ్యంతో దోసేసి కోట్లు గడిస్తున్న వైనం
- మామూళ్ల మత్తులో అధికారులు

విశాలాంధ్ర-వీరులపాడు: మండలంలోని జయంతి గ్రామాన్ని కేంద్రంగా చేసుకొని జిల్లా స్థాయిలో చక్రం తిప్పుతున్న రేషన్ మాఫియా డాన్ గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి సంబంధిత అన్ని శాఖల అధికారులను, ప్రజా ప్రతినిధులను తన గుప్పెట్లో పెట్టుకుని దందా కొనసాగిస్తున్నాడు. పేదల సంక్షేమ పథకాలలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగున ఉన్న ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలని సంకల్పంతో ప్రభుత్వం రేషన్ బియ్యం అందిస్తోంది. ఇదే అదునుగా గతకొన్నేళ్లగా కొంతమంది ఈ పేదల బియ్యాన్ని తన స్వార్థం కోసం పేద ప్రజల నుండి కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తూ కోట్లు గడిస్తున్నారు. ఈ విషయం అటు అధికారులకు ఇటు ప్రజాప్రతినిధులకు తెలిసినప్పటికీ ఎవ్వరికీ పట్టి పట్టనట్లు చోద్యం చూస్తూ ఉండటం కొసమెరుపు. ఇదంతా గమనిస్తుంటే రేషన్ మాఫియా నీడలో అధికారులు పనిచేస్తున్నారా...లేదా అధికారుల అండదండలతో రేషన్ మాఫియా రెచ్చిపోతోందా...అనేది అంతుచిక్కని ప్రశ్నగా మిలిగి పోయింది. నెల ప్రారంభం ఒకటో తేదీ నుండి 10వ తేదీ వరకు రేషన్ బియ్యం మండల, జిల్లా సరిహద్దులు దాటి పోర్టులకు చేరుతున్నట్లగా తెలుస్తోంది. ఇంత పెద్ద మొత్తంలో రేషన్ మాఫియా కార్యకలాపాలు జరుగుతున్న సంబంధిత శాఖల అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో పలు అనుమానా లకు తావిస్తుంది. అంతేకాక కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రేషన్ మాఫియాను తన గుప్పెట్లో ఉంచుకునేందుకు కూటమి ప్రభుత్వంలోని ప్రధాన పార్టీ నాయకులు ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నం ఎంతలా అంటే మండలంలోని ప్రతి రేషన్ దుకాణం వద్ద తమ పార్టీ కార్యకర్తలను ఉంచి మరి -మిగతా 2 లో ...

సీజేఐపై దాడి రాజ్యాంగానికి మాయని మచ్చ: చింతామోహన్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) బీఆర్ గవాయ్‌పై దాడి అమానుషమని, దేశ ఔన్నత్యానికి, భారత రాజ్యాంగానికి మాయని మచ్చ అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చింతామోహన్ వ్యాఖ్యానిం చారు. ఆయన గురువారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న ప్పుడు ఇలాంటివి ఇలాంటివి -మిగతా 2 లో ...

బోయినకు ముప్పాళ్ల నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పట్టణంలోని ద్వారకా నగర్ నాలుగో వార్డ్‌లో సీపీఐ సీనియర్ నాయకులు బోయిన నరసింహారావు(67) అనారోగ్య కారణంగా గురువారం రాత్రి మృతిచెందారు. ఆయన మృతదేహాన్ని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు సందర్శించి పార్టీ పతాకాన్ని కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో -మిగతా 2 లో ...

బాణాసంచా షాపులకు అనుమతులు తీసుకోవాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: దీపావళి పండగకు బాణాసంచా విక్రయించు షాపుల అనుమతులకు ఈ నెల 17వ తేదీ లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 20వ తేదీన దీపావళి పండగ సందర్భంగా తాత్కాలిక షాపులు పెట్టేందుకు అనువైన ఖాళీ ప్రదేశాలను గుర్తించాలని అధికారులను ఇప్పటికే ఆదేశించడం జరిగిందన్నారు. దుకాణాల ఏర్పాటుకు 17వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించాలని, అనుమతులు లేకుండా బాణాసంచాలు విక్రయించరాదని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా విక్రయిస్తున్న వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. విక్రయదారులు, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ కోరారు.

పోలీసులకు సహకరించాలి : ఎస్పీ విద్యాసాగర్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : దీపావళి పండుగను పురస్కరించుకొని కొంతమంది అక్రమార్కులు లాభాలు ఆశించి

సుదూర ప్రాంతాల నుండి బాణసంచాను, వాటి తయారీ ముడిపదార్థాలను కొనుగోలు చేసి నివాస ప్రాంతాల్లో నిల్వ చేయడం, నివాస గృహాలనే బాణసంచా తయారీ కేంద్రాలుగా నిర్వహిస్తున్నా రన్నారు. బాణసంచాను అనుమతి లేకుండా నిత్వ ఉంచినా, తయారు చేసినా విక్రయాలు జరిపినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎలాంటి ప్రమా దాలు జరుగకుండా సరైన భద్రతా ప్రమాణాలను పాటిస్తూ పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు -మిగతా 2 లో ...

విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : విద్యార్థుల ఆరోగ్య భద్రత దృష్ట్యా జిల్లాలోని 90 ప్రభుత్వ వసతి గృహాల్లో మంచినీటి ఉపరితల జలాశయాలను నెలకోసారి పరిశుభ్రం చేయాలని, ఇందుకు ఒక రిజిస్టరు నిర్వహించి స్థానిక ప్రజల సంతకాలు తీసుకోవాలని, అలాగే వసతి గృహాలను ఒకసారి పూర్తి స్థాయిలో పారిశుద్ధ్యం సంబందిత మునిసిపాలిటీ, పంచాయితీలు నిర్వహించాలని, చుట్టుపక్కల చెత్తాచెదారాలను తొలగించాలని, అన్ని వసతి గృహాల్లో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఈ పనులన్నింటిని ఒక యాప్‌ను సిద్ధం చేసి అందులో అప్లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. నగరంలోని కలెక్టర్ చాంబర్ లో గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం తదితర ఏర్పాట్లపై సంబందిత -మిగతా 2 లో ...

కమిషనరేట్ పరిధిలో జనవరి 9 వరకు సెక్షన్ 30 యాక్టు -3

మచిలీపట్నంలో 216 గ్రాముల బంగారం చోరీ-2

(మొదటి పేజీ తరువాయి)

అడ్డూ అదుపులేని రేషన్ మాఫియా!

నేరుగా బియ్యాన్ని తమ తమ ఆటోలలో తరలించే విధంగా ఏర్పాటు చేసుకున్నారు. అక్రమ రేషన్ వ్యాపారం నిర్వహించేందుకు ప్రభుత్వం తమకే అనుమతులు ఇచ్చినట్లుగా వ్యవహరిస్తుండటంతో ప్రజలు ఒకింత ఆశ్చర్యానికి లోనవుతున్నారు. ఇంతా చేసినప్పటికీ ఈ వ్యాపారంలో లోగుట్టు సత్యమని తెలియక వారు ప్రారంభంలో అధికారుల దాడులతో ఆర్థికంగా నష్టపోయి చేతులు కాల్చుకున్నారు. ఆ తరువాత అప్పటివరకు రేషన్ వ్యాపారంలో అనుభవం ఉన్న వ్యక్తే తమ వ్యాపారానికి అనుకూలమైన వ్యక్తి అనే సత్యాన్ని గ్రహించి తిరిగి మండలంలో రేషన్ మాఫియా కార్యకలాపాలను అప్పగించారు. దీంతో అటు అధికారపక్ష నాయకులే ఈ వ్యాపారానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వటం గతంలో చేసిన వ్యాపార అనుభవంతో అధికారులను లోబరుచుకోవడం అలవాటుగా ఉన్న వ్యక్తి మరింత రెచ్చిపోయి రేషన్ మాఫియాలో డాన్ గా పిలువబడే స్థాయికి ఎదిగిన పరిస్థితి. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్న విధానానికి అనుగుణంగా అధికారులు స్పందించి ఈ రేషన్ మాఫియాకు అడ్డుకట్ట వేస్తారో లేదో అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

సీజేఐపై దాడి రాజ్యాంగానికి మాయని మచ్చ

ఎన్నడూ జరగలేదన్నారు. ఎన్డీయే హయంలో సీజేఐపై చెప్పు విసరడం నేటి పరిస్థితులకు ఓ ఉదాహరణ అని చింతామోహన్ అన్నారు. ప్రధాన న్యాయమూర్తి పరిస్థితే ఇలా ఉంటే, దళితుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కూటమి పాలన భయంకరంగా ఉందని, ఎప్పుడు రోడ్లపైకి రాని వారు ఇప్పుడు రావాల్సి వస్తోందన్నారు. 'ఏపీకి చెందిన ఒక డీజీపీ స్థాయి అధికారి హర్యానాలో తన రివాల్వర్‌తో కాల్చుకుని చనిపోయారు. తొమ్మిది పేజీల నోట్‌లో హర్యానా ప్రభుత్వం గురించి రాశారు'. అని చింతామోహన్ అన్నారు. బీజేపీ పాలనలో దళిత అధికారులు, ఉద్యోగుల పరిస్థితి దారుణంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబును చిత్తూరు జిల్లా వారు 'తొందర బాబు' అంటారన్నారు. 'సామాజిక న్యాయం గురించి గొప్పగా మాట్లాడుతున్నారు కానీ నిజంగా మాదిగలపై ప్రేమ ఉంటే సీఎం చేయాలి. అప్పుడు మేమంతా సంతోషిస్తాం... మీకు శాలువా కప్పుతాం' అని చంద్రబాబునుద్దేశించి చింతామోహన్ వ్యాఖ్యానించారు. మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే వైసీపీ అధినేత జగన్ కల కలగానే మిగులుతుందన్నారు. కేసుల నుంచి ఎలా బయటపడాలో ఆలోచించుకోవాలని హితవు పలికారు. జనం నా వెనుక ఉన్నారంటే కేసులు మాఫీ కావని అన్నారు. తమిళనాడు మాజీ సీఎం జయలలిత వంటి జన నాయకురాలికే అది సాధ్యం కాలేదని గుర్తుచేశారు. జీఎస్టీ తగ్గించామని కూటమి నేతలు గొప్పలు పోతున్నారు కానీ దాని వల్ల తగ్గింది సామాన్యులు వాడే నిత్యవసరాల ధరలా- సంపన్నులు వాడే కార్ల ధరలా అని ప్రశ్నించారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై చంద్రబాబు తెలివిగా వ్యవహరిస్తున్నారని, 17 వైద్య కాలేజీలకు బదులుగా ఆసుపత్రులు కట్టాల్సిందని చింతామోహన్ అన్నారు.

బోయినకు ముప్పాళ్ళ నివాళి

సీపీఐ జిల్లా కార్యదర్శి కోటా మాల్యాద్రి, నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, శాఖ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, నాలుగో వార్డు శాఖ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పోలీసులకు సహకరించాలి : ఎస్పీ

తెలిపారు. బాణసంచా విక్రేతలకు నియమ నిబంధనలు గురంచి తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ ఎటువంటి ప్రభుత్వ, పోలీస్ అనుమతి లేకుండా అనధికారికంగా ముడి సరుకులు తెచ్చి చాటుగా అమ్ముకొని లాభార్జన చేసుకుంటున్నారని, అక్రమంగా మందుగుండు సామాగ్రి నిల్వ ఉంచినా, రవాణా చేసినా, బాణసంచా తయారీ, నిల్వలు,విక్రయాలకు పోలీస్ వారి అనుమతి తప్పనిసరిగా ఉండాలని, ప్రభుత్వ అనుమతులు ఉన్నా ఎటువంటి జాగ్రత్తలు పాటించకుండా జనావాసాల మధ్య గోడౌన్స్ ఏర్పాటు చేసి ప్రజా భద్రతను ఆరోగ్యాన్ని దెబ్బతీసి నిర్లక్ష్యంగా వ్యవహరించినా చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు. ప్రజలకు బాణసంచా అక్రమ నిల్వ, విక్రయ నిబందనలు పాటించకపోవడం వంటి వాటికి సంబందించిన సమాచారం తెలిస్తే వెంటనే సమీప పోలీసు వారికి తెలపాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యం గా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు.

విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలి : కలెక్టర్ బాలాజీ

అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మచినీటి పరీక్షల పరికరాలను సరఫరా చేసేందుకు సంబంధిత కాంట్రాక్టర్‌తో సంప్రదించి వాటిని కొనుగోలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతి వసతి గృహంలో క్లోరినేషన్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహాల సంక్షేమ అధికారులకు నీరు, ఆహార నాణ్యత పరీక్షలపై శిక్షణ తరగతులు నిర్వహించి సరైన అవగాహన కలగించాలన్నారు. వైద్యాధికారులు, ఏఎన్ఎంలు ప్రతి నెల 3వ గురువారం వసతి గృహాలను సందర్శించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, వంట వాళ్లతో పాటు మధ్యాహ్న భోజనం వండే వంటవాళ్ళకు కూడా హైజనిక్ స్థితులలో వంట వండేటప్పుడు పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ శిక్షణా తరగతులను ఏర్పాటు చేయాలని మండల ప్రత్యేక అధికారులు, వసతి గృహాల తనిఖీ చేసి చేపట్టవలసిన పనులన్నీ పరిశీలించాలన్నారు. ఎక్కడైనా అనుకోని సంఘటనలు జరిగితే వెంటనే వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సంయుక్తంగా అక్కడి నీటి నమూనాలను సేకరించి పరీక్షించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ నీటిని తెప్పించి నీటి పరీక్ష పరికరాలుఎలా పనిచేస్తాయో స్వయంగా పరిశీలించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్‌సి సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, జడ్పీసీఈఓ కే. కన్నమనాయుడు, బీసీ సంక్షేమ అధికారి రమేష్, గిరిజన సంక్షేమ అధికారి ఫణి ధూర్జటి, డిఎంహెచ్ఓ డా. ఏ. వెంకట్రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ. సోమశేఖర్, ఎన్ఐసిడిఐఓ ఫణికృష్ణ, ఎంఐహెచ్‌పి ప్రాజెక్ట్ ఇన్చార్జ్ డా. సాయి కిరణ్, ఆహార భద్రత అధికారి గోపాలకృష్ణ, రుద్రవరం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సింగరాయ, మైనారిటీస్ అధికారి బి. రవి, వైద్యులు పాల్గొన్నారు.

బాణసంచా అమ్మకాలపై నిఘా : కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ: బాణసంచా అక్రమ నిల్వలు, అమ్మకాలపై అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ డా .జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 21 నా దీపావళి పండుగ నేపథ్యంలో బాణసంచ నిల్వలు, అమ్మకాల పర్యవేక్షణక పై గురువారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ నుండి రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, విపత్తు నిర్వహణ, మున్సిపల్, వైద్య ఆరోగ్యం, పౌర సరఫరాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21 వ తేదీన దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు బాణసంచాను కొనుగోలు చేస్తారని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని బాణసంచా అమ్మకం దారులు పెద్దయెత్తున అక్రమ నిల్వలు చేసే అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, డిఆర్ఓఎం లక్ష్మి నరసింహం, డీసీపీ కేజీవీ సరిత, అగ్నిమాపక అధికారి శంకర్‌రావు, వీఎంసీ అగ్నిమాపక అధికారి నరేష్, ఆర్‌డీవో లు కె.చైతన్య,కె.మాదురి బాలకృష్ణ ల్ డీఎంహెచ్‌వో ఎం.సుహాసిని, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కమిషనర్ ధ్యానచంద్రకు అభినందనలు



విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : గత నెల 22వ తేదీ నుండి ఈనెల 2వ తేదీ వరకు నగరంలో ఘనంగా జరిగిన దసరా ఉత్సవాల్లో ఏ అవాంతారాలు లేకుండా ఏర్పాట్లు చేపట్టి జయప్రదం చేసిన విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర ఇతర అధికారులకు విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, మినిస్టియల్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అభినందనలు తెలిపారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ నాయకులు ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. విజయవాడ నగరం జాతీయస్థాయిలో అవార్డులు పొందటం నగరానికే గర్వకారణమని కమిషనర్ విజయవాడ నగరాన్ని జాతీయ, రాష్ట్ర స్థాయిలో అవార్డులు వచ్చేలా చేయటం నగర ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, అధ్యక్షులు ఎస్విఎస్ చలం, మినిస్టీరియల్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు దారా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

216 గ్రాముల బంగారం చోరీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో 216 గ్రాముల బంగారం చోరీ అనుమానాలకు దారి తీస్తోంది. పోలీసుల వివరాల ప్రకారం ప్రముఖ కో ఆపరేటివ్ బ్యాంకులో ఉద్యోగిగా పనిచేస్తున్న విష్ణు అనే వ్యక్తి ఇంట్లో కుటుంబ సభ్యులు అందరూ గాఢ నిద్రలో ఉన్నారు. బుధవారం రాత్రి దొంగలు ఇంటిలోకి చొరబడి దర్జాగా బీరువా తాళాలు తీసుకొని ఇంటిలో ఉన్న 216 గ్రాముల బంగారం అపహరించుకు వెళ్ళిపోయారు. చోరీ చేసిన బంగారం విలువ దాదాపు 22 లక్షలు చేస్తుంది. ఉదయం నిద్ర లేచి చూసే సరికి ఇంటిలో దొంగతనం జరిగిందని గ్రహించి చిలకలపూడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనా స్థలంలో క్లూస్ టీం, డాగ్స్ టీం తో దర్యాప్తు చేస్తున్నారు.

పార్టీ సీనియర్ నాయకుడు కొక్కిలిగడ్డ సేవలు మరువలేనివి

నివాళులర్పించిన జి కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: సీపీఐ నగర 50వ డివిజన్ సీనియర్ నాయకులు కొక్కిలిగడ్డ సత్యనారాయణ సేవలు మరువలేనివని పార్టీ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు కొనియాడారు. గురువారం డివిజన్ లో సత్యనారాయణ సంస్మరణ కార్యక్రమంలో జి కోటేశ్వరరావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సుదీర్ఘ కాలంగా పార్టీకి విశేషమైన సేవలందిస్తూ చివరి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి పనిచేశారని కోటేశ్వరరావు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడయ్య, స్థానిక డివిజన్ పార్టీ కార్యదర్శి మోకా దుర్గారావు, పార్టీ నాయకులు బోరా రామకృష్ణ, తిప్పా బత్తుల వెంకటేశ్వరరావు, గాడి రాము, గుజారి అప్పారావు, రావాడ దేవుడమ్మ పాల్గొన్నారు.

అంతస్తు నిర్మాణం సెంట్రింగ్ తొలగింపు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 24వ డివిజన్‌లో నగరపాలక సంస్థ టౌన్‌ప్లానింగ్ విభాగం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్మిస్తున్న ఓ భారీ పై అందనపు అంతస్తును సంబందిత అధికారులు గురువారం తొలిగించారు. నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు వచ్చిన ఫిర్యాదు మేరకు స్పందించిన అధికారులు టౌన్‌ప్లానింగ్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న పై అంతస్తును గుర్తించి దాని నిర్మాణానికి ఏర్పాటు చేసిన సెంట్రింగ్‌ను టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సిబ్బంది సహాయంతో కూల్చి వేశారు. వీఎంసీ టౌన్‌ప్లానింగ్ విభాగం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్మించి అనదికారిక భవన నిర్మాణాలు చేపడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు హెచ్చరించారు.

దుకాణదారులు లైసెన్స్ తీసుకోవాలి

విశాలాంధ్ర-కంకిపాడు : దీపావళి పండుగకు మందు గుండు సామాను అమ్మాలనుకునే వ్యాపారులు స్థానిక పోలీసులు వద్ద తాత్కాలిక లైసెన్స్ పొంది వ్యాపారాలు నిర్వహించుకోవాలని కంకిపాడు సీఐ మురళీకృష్ణ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టపాసులు ముందుకుండి సామాగ్రి అక్రమంగా అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉయ్యూరు రూరల్ ఎస్సై కే సురేష్‌బాబు, కంకిపాడు ఎస్ఐ తాతాచార్యులు, వ్యాపారులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **NIZAM ALI** (Old Name), S/o. **CHAND SAHEB**, Resident of Door No: 39-3-33, Sai Vihar Apartments, T2 Mazed Street, Labbipet, Vijayawada, NTR District, Andhra Pradesh. I have changed my name as **SHAIK NIZAM ALI** (New Name) S/o. **CHAND SAHEB**. Hereafter my name is known as **SHAIK NIZAM ALI** (New Name) S/o. **CHAND SAHEB** for all purposes.

జనవరి 9 వరకు సెక్షన్ 30 యాక్టు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్టోబర్ 10వతేదీ నుంచి జనవరి 9వతేదీ వరకు సెక్షన్ 30 యాక్టు అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేఖరబాబు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా జీవనానికి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా పోలీస్ కమిషనర్, మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు మేజిస్ట్రేట్ ఎస్వీ.రాజశేఖరబాబు సెక్షన్ 30 అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిషేధాజ్ఞలు అమలు ఉన్న సమయంలో పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎటువంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు, నిరసనలు, ధర్నా కార్యక్రమాలు పోలీస్ వారి ముందస్తు అనుమతి లేకుండా నిర్వహించకూడదన్నారు. అతిక్రమించిన వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.

23న దుర్గమ్మకు గాజుల అలంకారం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి ఈనెల 23వతేదీన గాజుల అలంకారాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ స్థానాచార్యులు విష్ణుభొట్ల శివప్రసాద్ శర్మ, ఆలయ ఈవో శీనా నాయక్ గురువారం సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి సంబంధించి పూర్తి వివరాలను త్వరలో తెలియజేస్తామని వెల్లడించారు. ఈ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

గంజాయి తరలిస్తున్న వారు అరెస్ట్

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రైలులో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి నుండి 4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని ప్రభుత్వ రైల్వే ఇన్‌స్పెక్టర్ (జి.ఆర్.పి) జెవి.రమణ తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ప్రకారం రోజువార తనిఖీల్లో భాగంగా జిఆర్‌పి,ఆర్‌పిఎఫ్ సిబ్బంది గురువారం ఉదయం తనిఖీలు చేస్తుండగా అదే సమయంలో రైలు నెం.17481 బిలాస్‌పూర్ నుండి తిరుపతి వెళ్ళుతున్న ఎక్స్‌ప్రెస్ 4వ నెంబర్ ప్లాట్‌ఫామ్‌కు రావటంతో తమ సిబ్బంది రైల్లో జనరల్ కోచ్ల వద్ద తనిఖీలు చేస్తుండగా కోచ్‌లో 41,44 బెర్త్‌లు కింద నాలుగు బ్యాగ్స్ అనుమానస్పదంగా ఉండటం దాని నుండి గంజాయి వాసన వస్తుండటంతో వాటని తనిఖీలు చేయగా 15 బెండల్స్ ద్వారా 30 కిలోల గంజాయి లభించిందన్నారు. ఆ బెర్త్‌లలో ప్రయాణిస్తున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన పాండియ రాజ్(21),విశ్వ ముత్తుకుమార్ (21) అనే ఇద్దరు విజయనగరం రిశీల ప్రాంతాల్లో గంజాయి కొనుగోలు చేసి తమిళనాడులో అధిక ధరలకు విక్రయించటానికి తీసుకువెళ్ళుతున్నట్లు విచారణలో తెలిపారన్నారు. నిందులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు సిఐ తెలిఆరు. ఈ తనిఖీల్లో ఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-గుడివాడ : బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని ఆటోలో ఉన్న 1087 కేజీల బియ్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు 1టౌన్ సిఐ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక కార్మికనగర్‌లో బియ్యం అక్రమం నిల్వచేసి వాటిని తరలిస్తున్నట్లు సమాచారం రావడం జరిగిందన్నారు. అక్రమంగా బియ్యని రవాణ చేస్తున్న బియ్యం 1087 కేజిలు సుమార్ 22 బస్తాలు, ఆటోను స్వాదీనం చేసుకున్ని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

జీఎస్టీతో సామాన్యులకు మేలు

కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి చొరవతో అందుబాటులోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణల ఫలాలతో సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుందని, సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌తో సామాన్యుల జీవితాల్లో కొత్త వెలుగులు వస్తున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. నగరంలోని ఓల్డ్ జీజీహెచ్ వద్ద గురువారం ఉదయం సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీని కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, జీఎస్టీ విజయవాడ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్.. అధికారులతో పాటు ఎన్టీఆర్ జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ 2.0తో వివిధ రంగాల్లో భారం తగ్గిందని జీవిత బీమాపై పాత రేటు 18 శాతం ఉంటే ఇప్పుడది సున్నా శాతం అయిందని, ఆరోగ్య-కుటుంబ బీమాలోనూ ఇదే రకమైన మినహాయింపు అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాధు ప్రసాద్, సెక్రటరీ డీవీఆర్ సాయికుమార్, ట్రెజరర్ జి.శ్రీహరిరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఔషధ నియంత్రణ పరిపాలన అసిస్టెంట్ డైరెక్టర్ కె. అనిల్ కుమార్, జీఎస్టీ గొల్లపూడి సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ ఎస్.ప్రజ్ఞా రాధిక, ఆసుపత్రి వైద్యాధికారులు, జీఎస్టీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నామని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల, గిరిజన సంక్షేమ, గురుకుల వసతి గృహాల నిర్వహణపై జిల్లా సంక్షేమ అధికారులు, సహాయ సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులతో కలెక్టర్ గురువారం నగరంలోని

రైతు శిక్షణ కేంద్రం సమావేశ మందిరం నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 34 సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, 26 వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలు, 3 గిరిజన సంక్షేమ వసతి గృహాలు, 2 మైనార్టీ సంక్షేమ వసతి గృహాల పర్యవేక్షణకు జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. . ప్రభుత్వానికి పిల్లల విద్య ఆరోగ్యమే ముఖ్యమని ప్రత్యేక అధికారులు వారానికి ఒక రోజు హాస్టల్స్‌ను సందర్శించి నిర్వహణలో లోపాలను గుర్తిస్తే సరిచేసేందుకు కృషి చేయాలన్నారు. వసతి గృహ నిర్వహణలో పచ్చదనం, పరిశుభ్రత, పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి నిర్వహించినప్పుడు విద్యార్థులలో మానసిక ఉల్లాసం పెరిగి ఆరోగ్యంతో పాటు మెరుగైన విద్యను అభ్యసించేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీనరసింహం, జిల్లా సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ అధికారి ఎం. రమాదేవి, మైనార్టీ సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బాని, గురుకుల విద్యాలయ సంక్షేమ అధికారి ఏ.మురళీకృష్ణ, వెనకబడిన సంక్షేమ అధికారి కె. లక్ష్మీదేవి, సహాయ సంక్షేమ అధికారులు వి. గణేష్, టి. గాయత్రి, ఎం.ఇజ్రాయిల్ వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

బాణసంచా సామాగ్రి తనిఖీ

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలం కూచిపూడి పెదపూడి సెంటర్లో బాణాసంచా సామాగ్రి గోదావ తనిఖీకి మచిలీపట్నం నుంచి వచ్చిన స్పెషల్ పోలీస్‌శాఖ బృందం గురువారం రాత్రి నిరీక్షించారు. పెదపూడిలోని పెదసనగల్లు రోడ్డులోని గోదామును తనిఖీ చేయడానికి వచ్చిన స్పెషల్ బ్రాంచ్ బృందం సాయంత్రం నుంచి షాపు యజమాని కోసం గంటల తరబడి నిరీక్షించారు. రాత్రి 7 గంటలు దాటిన తర్వాత దుకాణదారుడు గోదాము తాళాలు తీస్తే తనిఖీలు నిర్వహించారు.

వర్షపు నీరు నిల్వకుండా చూడండి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : వర్షపు నీరు రోడ్డుపైన ఒక్క చుక్కకూడా నిలువ ఉండకుండా శాశ్వత పరిష్కారాన్ని తీసుకురావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. స్థానిక పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్, ఆటోనగర్ ప్రాంతాల్లో కమిషనర్ గురువారం పర్యటించారు. వర్షం పడిన కాసేపటికే పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్లో నీటి నిల్వలు ఎక్కువగా ఉండటం, డిసిల్టింగ్ పనులు చేసినప్పటికీ రోడ్డుమీద వర్షపు నీటి నిల్వలు అలాగే ఉండటంతో స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ కన్సల్టెంట్స్‌తో దీనికి ఒక శాశ్వత పరిష్కారం నిమిత్తం పిన్నమనేని పాలిక్ క్లినిక్ రోడ్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రెయిన్లలో నీటి ప్రవాహానికి అడ్డొచ్చే ఆక్రమణలను, ఇరుకైన మార్గాలను తొలగించి, కాలువలను వెడల్పు చేసే ప్రక్రియ ప్రారంభించాలని అధికారులను ఆదేశం చారు. చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, పర్యవేక్షణ ఇంజనీర్ పి.సత్య కుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ.సామ్రాజ్యం పాల్గొన్నారు.

కాల్వ పనుల విషయంలో అశ్రద్ధ వద్దు : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ నియోజకవర్గంలో రైతాంగానికి ప్రయోజనం చేకూరేలా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏర్పాటుకు కృషి చేయలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గురువారం స్థానిక రాజేందర్‌నగర్‌లోని అయన స్వగృహంలో ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చేలా వడ్లమన్నాడు, కొమరవోలు గ్రామాల్లోని మేజర్ చానల్స్, బుడమేరులో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించేందుకు ప్రణాళికల రూపొందించినట్లు, అంచనాలను రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ లీలాకృష్ణకు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైనేజీ డీఈఈలు నాగేంద్ర కుమార్, శ్రీను ఇరిగేషన్ డీఈఈ భరత్ , డ్రైనేజీ, ఇరిగేషన్ శాఖల ఏఈలు అనిల్ ,కుమార్ ,అరుణ్ , లక్ష్మీ , నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : నవజీవన్ బాల భవన్, డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నవజీవన్ బాల భవన్ ప్రోగ్రామ్ మేనేజర్ గొల్లమూడి శేఖర్‌బాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కృష్ణలంక రాణిగారితోటలోని ప్రాథమిక వైద్య శాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో జనరల్, చిన్న పిల్లల, ఎముకలు, కీళ్ళ వైద్యులు, నేత్ర, పళ్ళ వైద్యులచే నిర్వహించటం జరుగు తుందని, ఈ ఉచిత వైద్య శిబిరంలో జ్వరాలు, దగ్గు, జలుబు, బీపీ, షుగర్, చర్మవ్యాధులు, ఎముకలు, కాళ్ళ నొప్పులు, చేస్తారని తెలిపారు.

CHANGE OF NAME

I, MIKKILENENI MADHU, (Old Name) S/o.(Late) MIKKILINENI PAPA RAO, R/o. Door No. 11-25, Challapalli Village, Challapalli Mandal, Krishna District, Andhra Pradesh, India., i have changed my name as (New Name) MIKKILINENI MADHU, (Old Name) S/o.(Late) MIKKILINENI PAPA RAO. Hereafter my name is known as (New Name) MIKKILINENI MADHU.

CHANGE OF NAME

I, MIKKILENENI RAJASRI, (Old Name) W/o. MIKKILINENI MADHU, R/o. Door No. 11-25, Challapalli Village, Challapalli Mandal, Krishna District, Andhra Pradesh, India., i have changed my name as (New Name) MIKKILINENI RAJASRI W/o. MIKKILINENI MADHU. Hereafter my name is known as (New Name) MIKKILINENI RAJASRI.

CHANGE OF SURNAME

I, CHUNDURU TANUJA (Old Name), W/O. CHUNDURU MURALI KRISHNA, Resident of Flat No.301, Sohan Satya Enclave, Guntupalli, NTR Dist, Andhra Pradesh-521241. I have Changed my surname as INNAMURI TANUJA (New Name), W/o. CHUNDURU MURALI KRISHNA, Hereafter my surname is Known as INNAMURI TANUJA (New Name), W/o. CHUNDURU MURALI KRISHNA.

ప్రకటన

నా క్లయింటు, యన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ, వెంకటేశ్వరపురం, కామినేని వెంకటేశ్వరరావు వీధి, డోరు నెం.40-3/1-46రు కాపురస్తులు గోవిందరాజు (లేటు) వెంకటేశ్వరరావు గారి కుమారుడు శ్యామ్ సుందర్ గారి సంజాయిషీ పొంది, యాపస్తుందికి తెలియచేయునది ఏమనగా నా క్లయింట్ తాలూకు స్థిరాస్తి గుంటూరు జిల్లా, రెడ్డిపాలెం గ్రామ పంచాయితీ, డి.నెం.275రు, డోరు నెం. 497/1రు వ.గ.240-0లు స్థలము అందలి ఆర్.సి.సి.డాబా ఇంటితో సహా గల స్థిరాస్తి కి సంబంధించి గుంటూరు జిల్లా రిజిష్ట్రారు వారి ఆఫీసునందు 1వ పుస్తకం, 1710వ వాల్యూం, 33 నుండి 35పుటలలో డి.నెం. 12277/1984రు:గా రిజిస్ట్రేషన్ కాబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజును తీసుకొని ది.06-10-2025వ తేదీన నా క్లయింటు తన నివాసము నుండి విజయవాడ, గాంధీనగర్ సెంటరుకు జిరాక్సు నిమిత్తం వెళ్ళి చూసుకొనగా సదరు దస్తావేజు కవరు ఎక్కడో పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. సదరు దస్తావేజును ఉపయోగించి ఎవరైనా ఎట్టి అన్యాక్రాంతములు చేసినను అవి ఏమియు చెల్లనేరవు. సదరు దాక్యుమెంటును ఉపయోగించి ఎవరైనా ఏదైనా లావాదేవీలు జరిపినచో అట్టివారిపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకోబడును అని ఈ ప్రకటన మూలంగా తెలియ చేయడమైనది. సదరు డాక్యుమెంటు దొరికిన వారు క్రింది చిరునామాకు 07 రోజులలోపుల తెలియ పరచగలరు.

చిరునామా:
గంజి కిరణ్, న్యాయవాది,
ఇ-బ్లాకు, ఫ్లాట్ నెం.314, వాంబేకాలనీ,
అజిత్ సింగ్ నగర్, విజయవాడ,
యన్.టి.ఆర్.జిల్లా. ఫోన్: 8555884988

అధ్వానంగా రహదారులు

-ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలు
-వెంటనే రోడ్లకు మరమ్మతులు చేయాలి : సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర-తిరువూరు: నియోజకవర్గ పరిధిలో కోతకు గురి అయిన రోడ్లను పునఃనిర్మించాలని గురువారం తిరువూరు ఉప కార్యనిర్వాహక ఇంజనీరింగ్ వారి కార్యాలయంలో సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా, తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో తుఫాన్ వర్షాభావంతో రోడ్లు తీవ్రంగా దెబ్బతిని ప్రజా రవాణాపై తీవ్ర ప్రభావం పడుతోందని, వెంటనే రోడ్ల పునఃనిర్మాణ పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా రక్షణ, అభివృద్ధిలో నిర్లక్ష్యం చేస్తున్నారని, వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించి ప్రజలకు మేలు చేసేలా నాణ్యమైన రోడ్లను వేయాలని కోరారు. వెంటనే తిరువూరు నియోజకవర్గ పరిధిలోని

శాఖకు సంబంధించిన అభివృద్ధి డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్కే మీరా కార్పెంటర్, సీపీఐ నాయకులు ఎస్కే సుభాని, అయినాల. ముత్తయ్య, మాదాసు ప్రసాద్, గురుబ్రహ్మం, ఎస్కే మస్తాన్, పాలకుర్తి. సునీల్, బత్తుల వెంకటేష్, బాణాల అశోక్, ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విస్సన్నపేట : విజయవాడలో ఈనెల 11న నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం(ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. త్యాగరాజు పిలుపునిచ్చారు. పథకం కార్మికులకు నెలకు కనీసం రూ.18వేల వేతనం చెల్లించాలని, గుర్తింపు కార్డులు, యూనిఫారం దుస్తులు ఉచితంగా పంపిణీ చేయాలని, విద్యాలయాలకు ఉచితంగా వంటగ్యాస్ పంపిణీ చేయాలనే డిమాండ్లతో ఏఐటీయూసీ పోరాటం చేస్తోందని, రానున్న కాలంలో ఈ పోరాటాన్ని మరింత బలోపేతంగా ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన ప్రణాళికలు రాష్ట్ర మహాసభల్లో నిర్ణయించటం జరుగుతుందన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని మధ్యాహ్న భోజన కార్మికులంతా ఈ మహాసభలకు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

యోగి వేమన వీసీగా విస్సన్నపేట వాసి

విశాలాంధ్ర, విస్సన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం యోగి వేమన విశ్వవిద్యాలయం(కడప) ఉప కులపతిగా విస్సన్నపేట మండలానికి చెందిన విద్యావేత్త నియమితులయ్యారు. మండలంలోని కలగర పంచాయతీ శివారు లక్ష్మీపురం గ్రామానికి చెందిన రాజశేఖర్ బెల్లంకొండ ఉన్నత విద్యనభ్యసించి, ప్రొఫెసర్‌గా, ప్రభుత్వ అధ్యాపకునిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం ఆయన హైదరాబాదులోని యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాదు ప్రొ వైస్ ఛాన్సలర్‌గా, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ డీన్‌గా, యూనివర్శిటీ రిజిస్ట్రార్‌గా ఉన్నారు. విద్యా, పరిశోధన, పరిపాలనారంగాల్లో విస్తృత అనుభవం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం యోగి వేమన యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌గా నియమిస్తున్నట్లు ప్రకటించింది.

గ్రామాల్లో అట్లతద్ది వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి : మహిళలు జరుపుకునే పండగలలో ముఖ్యమైన పండగైన అట్లతద్ది వేడుకలను గురువారం మొవ్వ మండలంలో అత్యంత ఆడబరంగా నిర్వహించుకొన్నారు. ఆశ్వీయుజ బహుళ తదియనాడు నిర్వహించుకునే ఈ వేడుకలను ఉయ్యాల పండగని, గోరింటాకు పండుగని కూడా పిలుస్తారు. ఈ సందర్భంగా ఆడపిల్లలు తెల్లవారుజామునఅభ్యంగన స్నానానంతరం చద్ది తిని కొత్త బట్టలతో అట్లతద్ది వేడుకలను నిర్వహించుకున్నారు.

ముత్తైదువులకు వాయనాలు

అట్లతద్దిఆరట్లోయ్-ముద్ద పప్పు మూడట్లోయ్.. అంటూ ఆటలు పాటలతో మొవ్వ మండలంలో మహిళలు గురువారం అట్లతద్ది నోములు, వాయినాలు నిర్వహిం చారు. కొత్తగా పెళ్లయిన మహిళలు ఈ వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధ లతో చేసుకున్నారు. పగలంతా ఉపవాస దీక్షలతో కొనసాగి చంద్రోదయ ఉమా వ్రతం నిర్వహించి వాయినాలు ముత్తైదువులకు ఇచ్చుకున్నారు.

సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన

విశాలాంధ్ర-పెదపారుపూడి : దేశవ్యాప్తంగా తక్కువ జీఎస్టీ రేట్లు వర్తిస్తాయని రోజువారి ఉపయోగించే వస్తువులపై జిఎస్టి 0 శాతం నుండి 5 శాతం వరకు, సాధారణ మందులకు 12 శాతం నుంచి 5 శాతం వరకు తగ్గింపు, ప్రాణ రక్షక మందులకు పూర్తిస్థాయిలో 0 శాతం జీఎస్టీ తొలగించినట్లు జిఎస్టి డిప్యూటీ కమిషనర్ సునీత గురువారం అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిఎస్టి పై అవగాహన సమావేశం డిప్యూటీ ఎంపీడీవో వంగ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం గ్రామ వీధులలో జీఎస్టీ సవరణపై ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యులు డాక్టర్ శ్రీ వైభవ్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్లు జి. అరుణ కుమారి, ఎం. శివ నాగమణి, పంచాయతీ కార్యదర్శి ఈశ్వర్ కుమారి, హెల్త్ సూపర్వైజర్లు చంద్రశేఖర రావు, అంకిరెడ్డి, మెడికల్ షాప్ యజమానులు, ఎల్ఐసి ఏజెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు ప్రశంసా పత్రాలు

విశాలాంధ్ర -విజయవాడ: దసరా మహోత్సవాలలో రెడ్ క్రాస్ సంస్థ అందించిన సేవలు ప్రశంసనీయమైనవని కలెక్టర్ & ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం జరిగిన రెడ్ క్రాస్ వాలంటీర్ల అభినందన సభకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా మహోత్సవాలలో వృద్ధులకు, దివ్యాంగులకు రెడ్ క్రాస్ వాలంటీర్లు మంచి సేవలు అందించారని చెప్పారు. ఉత్సవాలు 11 రోజులపాటు జరిగినా, లక్షలాది భక్తులు హాజరైనా రెడ్ క్రాస్ వాలంటీర్లు అలుపెరగకుండా రాత్రింబవళ్లు పనిచేశారని చెప్పారు. ఉత్తమ సేవలు అందించిన రెడ్ క్రాస్ వాలంటీర్లకు జిల్లా కలెక్టర్ అభినందన పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లిప్రముఖ వైద్యులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి. సమరం , రెడ్ క్రాస్ ఎన్టీఆర్ జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ వెలగా జోషి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఇ.చిట్టిబాబు, సిద్ధార్థ ఫార్మసీ కళాశాల, కేబీఎన్ కళాశాల, పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాలల రెడ్ క్రాస్ యూత్ వింగ్ వలంటీర్లు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో జిఎస్టీపై అవగాహన

విశాలాంధ్ర -కంచికచర్ల : కంచికచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో జి.యస్.టి. నూతన విధానం పై ప్రజలకు గురువారం డాక్టర్ అశోక్ అవగాహన కల్పించారు.యన్టీఆర్ జిల్లా కంచికచర్ల పట్టణంలో గురువారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్.అశోక్ ఆధ్వర్యం లో వైద్య శాల సిబ్బంది తో కలిసి వైద్యసేవల పై జి.యస్.టి. తగ్గింపు,జి.యస్.టి.నూతన విధానం పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో డాక్టర్.అశోక్, సూపర్వైజర్ జీ.వి.రాఘవేందరరావు ,వైద్య శాల జి.యస్.టి ఛాంపియన్ బి. సౌరిలమ్మ ,వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి బర్రె వాసు రాజీనామా

విశాలాంధ్ర -కంచికచర్ల : తెలుగు దేశం పార్టీ క్రియాశీలక సభ్యుడు, కంచికచర్ల పార్టీ వ్యవహారాలలో చురుకుగా పాల్గొనే నందిగామ నియోజికవర్గం కంచికచర్లలో 34వ యూనిట్ ఇన్చార్జి బర్రె వాసు తన పదవికి, తెలుగువేశం పార్టీకి గుడ్ బై చెప్పారు. తాను తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణతో పనిచేయుచున్నానని, తన కుటుంబ పరిస్థితుల దృష్ట్యా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలకు హాజరు కాలేక క్రియాశీలకంగా పనిచేయలేక పోవుచున్నాననీ, వ్యక్తిగత కారణాల వల్ల కూడా తాను తెలుగుదేశం పార్టీకి యూనిట్ ఇంచార్జ్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తన రాజీనామాను అమోదించవలసినదిగా స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యకు గురువారం లేఖ ద్వారా తెలియపరచినట్లు బర్రె వాసు పత్రికలకు ప్రకటన విడుదల చేశారు.

ప్లాస్టిక్ రహిత గ్రామంగా...

విశాలాంధ్ర-ఘంటసాల: జాతీయ సేవా పథకం ఘంటసాలపాలెం గ్రామంలో విద్యా ర్థులు బేస్ లైన్ సర్వే "ప్లాస్టిక్ కు వద్దు" కార్యక్ర`మంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఇంటింటికీ వెళ్లి ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించి, పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాధాన్యతను గ్రామ ప్రజలకు తెలిపారు. అవగాహన లో వై. బింద్యా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందించి, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు తాము సహకరిస్తామన్నారు. ఈ సందర్భంగా యన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పర్యావరణ హితం కోసం కలసికట్టుగా పనిచేయాలని, ప్లాస్టిక్ రహిత గ్రామంగా ఘంటసాలపాలెంను మారుస్తామనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

జీఎస్టీపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-తిరువూరు: ప్రభుత్వ ఆసుపత్రిలో పట్టణం లో గురువారం మెడికల్ షాపుల యజమానులు ఏర్పాటు చేసిన జీఎస్టీ అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కొలికపూడి,ఆర్టీవో కే మాధురి, మున్సిపల్ చైర్‌పర్సన్ కొలికపోగు నిర్మల, మున్సిపల్ కమిషనర్ కె.మనోజ, తహశీల్దార్ ఉదయ్‌భాస్కర్‌రావు, ప్రభుత్వ వైద్యశాఖ చైర్మన్ ఆకుల దుర్గాప్రసాద్, డ్యూటీ డాక్టర్ రేష్మ బేగం, గడ్డి కృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సవరించిన జీఎస్టీ స్లాబులు వల్ల ప్రజలకు సుమారు రూ.8 వేల కోట్ల ఆదాయం ఆదా అవుతుందని ఆయన అన్నారు.

కూచిపూడిలో జీఎస్టీపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి గ్రామంలో జి.ఎస్.టి అవేర్నెస్ క్యాంపైన్ షెడ్యూల్ లో భాగంగా గురువారంవిలేజ్ హెల్త్ క్లినిక్స్, రవిప్రకాష్ సిలికానాంధ్ర సంజీవిని వైద్యాలయంలో హెల్త్ ఇన్సూరెన్స్, ఎమర్జెన్సీ మందులపై జిఎస్టి గురించి కూచిపూడి సచివాలయ సిబ్బంది వివరించి రోగులకు అవగాహన కల్పించారు. సంజీవిని వైద్యాలయం ఏవో జొన్నలగడ్డ హనుమకుమార్, అసిస్టెంట్ ఏవో నిమ్మగడ్డ ప్రకాష్,వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పి ఉమామహేశ్వరరావు, సిహెచ్ఓ కే దివ్య, డిజిటల్ అసిస్టెంట్ అరుణ, మహిళా పోలీస్ యామిని, సర్వేయర్ ఎం ఆంజనేయులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రదీప్, బ్యాంకు అధికారి ఏలేశ్వరపు సీతా రామాంజనేయులు, పశు వైద్య సహాయకులు కంచర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కాజ ఆయుష్ వైద్యాలయంలో..

స్వచ్ఛ హాస్పిటల్స్ విభాగంలో స్వచ్ఛ ఆంధ్ర-2025 జిల్లా అవార్డు అందుకున్న మొవ్వ మండలంలోని కాజ ప్రభుత్వ ఆయుర్వేద (ఆయుష్) వైద్యాలయంలో గురువారం సూపర్ జీఎస్టీ పై అవగాహన కార్యక్రమాన్ని వైద్యాధికారిణి డాక్టర్ ఎం భాగ్యలక్ష్మి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్.తోపాటు గ్రామంలోనిమెడికల్ షాప్స్ ఫార్మాసిస్టులుసతీష్, శీను, పవన్ పాల్గొని జీఎస్టీ వలన కలిగే లాభాలను విశదీకరించారు. ఈ సందర్భంగానే అవార్డు తీసుకున్న వైద్యాధికారిణిని పలువురు అభినందించారు.

దివ్యాంగుల రిజర్వేషన్లు

రెగ్యులర్ కోటాలోనే అమలు చేయాలి

సుప్రీంకోర్టు న్యాయవాది సంతోష్ కుమార్ రుంగ్టా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దివ్యాంగుల రిజర్వేషన్లను రెగ్యులర్ కోటాలోనే అమలు చేయాలని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, ప్రపంచ అంధుల సమాఖ్య అధ్యక్షులు, జాతీయ అంధుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ రుంగ్టా పేర్కొన్నారు. దేశంలో దివ్యాంగులకు అమలు చేస్తున్న 4 శాతం రిజర్వేషన్లను ప్రతి కేటగిరీలో సమాంతరంగా కాకుండా మొత్తం మీద నాలుగు శాతం అమలయ్యే విధంగా చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక రామన్నపేటలోని జనచైతన్య వేదిక హాలులో శ్రీ పబ్బరాజు వేంకటేశ్వరరావు, రాజ్యలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ నేతృత్వంలో 'జాతీయ అంతర్జాతీయంగా అంధుల సమస్యలు- పరిష్కార మార్గాలు' అనే అంశంపై సంతోష్ కుమార్ రుంగ్టా మీడియాతో ముఖాముఖి గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత సహాయకులతో అంధులు దశాబ్దాల నుండి పోటీ పరీక్షలకు హాజరవుతుండగా నేడు సాంకేతిక నైపుణ్యాన్ని, కంప్యూటర్లను వినియోగించి అంధులు తమకు తాముగా స్వయంగా పరీక్షలు వ్రాయలనడం భావ్యం కాదని హితవుపలికారు. అంధులందరూ కంప్యూటర్ పరిజ్ఞానం, సాంకేతికత అందిపుచ్చుకున్నప్పుడే ఈ విధానం సాధ్యపడుతుందని, అప్పటివరకు రాత సహాయకులను ఉపయోగించుకునే వెసులుబాటును కొనసాగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ శ్రీ పబ్బరాజు వేంకటేశ్వరరావు, రాజ్యలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ స్మారక మానవ సేవా జాతీయ పురస్కారం అందుకుంటున్న సంతోష్ కుమార్ రుంగ్టా అంధుల జీవితాలలో వెలుగులు నింపేందుకు గత మూడు దశాబ్దాలుగా అవిరళ కృషి చేస్తున్నారని కొనియాడారు. వారి కృషి ఫలితంగా 2016లో భారత్ పార్లమెంట్ దివ్యాంగుల చట్టాన్ని ఆమోదించి అమలు చేస్తుందన్నారు. ఏఎన్‌యూ పూర్వ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రంగయ్య మాట్లాడుతూ ఈ నెల 10న ఉదయం 10 గంటలకు గుంటూరులోని రెవెన్యూ కళ్యాణ మండపంలో శ్రీ పబ్బరాజు వేంకటేశ్వర రావు, రాజ్యలక్ష్మి స్మారక మానవ సేవ జాతీయ పురస్కార కార్యక్రమానికి సేవాతత్పరులు అందరూ హాజరుకావాలని కోరారు. శ్రీ పబ్బరాజు వేంకటేశ్వరరావు, రాజ్యలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ఆనంగి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అంధులు 5 కోట్ల మంది ఉండగా అందులో 50 లక్షల మంది మన దేశంలోనే ఉన్నారన్నారు. ట్రస్ట్ వైస్ చైర్మన్ ఉప్పలపాటి మధుసూదనరావు, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ధనుంజయ రెడ్డి పాల్గొని మాట్లాడారు.

నేటి నుంచి కేఎల్‌యూలో సమ్యక్-2025

విశాలాంధ్ర-తాడేపల్లి : విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించే లక్ష్యం తో కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ప్రతి ఏటా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవం సమ్యక్-2025 వేడుకలను వడ్డేశ్వరంలోని గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్‌లో ఈ నెల 10, 11 రెండు రోజుల పాటు జరుగుతాయని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ గురు వారం తెలిపారు. ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అని మిని రవినాయుడు, విశిష్ట అతిథులుగా ఫినామ్ ఇంక్ హెచ్‌ఆర్, బీపీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ పిండి, వ్యవస్థాపకులు, చలనచిత్ర నిర్మాత కోనేరు నిఖిల కార్తికేయన్‌లు హాజరుకానున్నారన్నారు. ఈ సాంకేతిక సదస్సుకు దేశవ్యాప్తంగా 23 రాష్ట్రాల నుంచి ఆయా కళాశాలలు, యూనివర్సిటీలకు చెందిన సుమారు 25 వేలకు పైగా విద్యార్థులు హాజరయి ఆవిష్కరణలు, పరిశోధనలు, పరిశ్రమల-విద్యా సహకార పండుగను జరుపుకోనున్నారు. ఈ కార్యక్రమంలో సమ్యక్ చైర్మన్లు స్కిల్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్, ఆర్ అండ్ డీ డీన్ డాక్టర్ బీటీపీ మాధవ్, కన్వీనర్లు ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ వి.రాజేష్, ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, ఎఫ్ఈడీ ప్రిన్సిపల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీవీఐటీలో అమేయా 2కే25 సాంకేతిక సదస్సు

విశాలాంధ్ర-పెదకాకాని : మండల పరిధిలోని నంబూరులో గల వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ యూనివర్సిటీ మెకానికల్ ఇంజనీరింగ్, ఐఈఐ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 9, 10 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు అమేయా-2కే25 సాంకేతిక వేడుకలను ఏపీ జెన్‌కో సూపరింటెండెంట్ ఇంజనీర్ కె.బాలకృష్ణ ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో జిగ్ టెక్ పేపర్ అండ్ పోస్టర్ ప్రెజెంటేషన్, ఆర్‌సీ కార్రేస్, పిక్టో, క్రిక్ క్విజ్ వంటి సాంకేతిక పోటీలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు వివిధ సాంకేతిక కళాశాలల నుంచి 1800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ సాంకేతిక సదస్సులలో పాల్గొనడం ద్వారా పోటీతత్వం, అధునాతన సాంకేతిక విధానాలు అలవడుతాయని అన్నారు. విద్యార్థులకు సాంకేతిక మార్పులను గమనిస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీవీఐటీయూ రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, డైరెక్టర్ డాక్టర్ రావెల నవీన్, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ టి.శ్రీనివాసరావు, సంధానకర్త వి.కిరణ్ కుమార్, సేమ్ విద్యార్థి విభాగం సభ్యులు ఎం.పవన్ సాయి, సీహెచ్ విష్ణు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్వకర్మ హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : శ్రీ ఆంధ్ర రాష్ట్ర దేశీయ విశ్వబ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో గుంటూరులో సమాజ స్థలదాతలలో ఒకరైన శ్రీగిరి నాగమాంబ వర్ధంతి, విశ్వకర్మ హోమం కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, గళ్లా రామచంద్రరావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహానుభావుల పుణ్యఫలంగా ఈ రోజు మనం ఒకే వేదికపై ఇలాంటి పవిత్ర కార్యక్రమాలను జరుపుకుంటున్నామన్నారు. శ్రీగిరి నాగమాంబ పుణ్యం వల్లే ఈ స్థలము, ఈ సమాజం అభివృద్ధి దిశగా సాగుతోందన్నారు. భవిష్యత్తరాల అభ్యున్నతికి ఆలోచించిన మహానుభావుల త్యాగమే మనకు మార్గదర్శకం కావాలని సూచించారు. కమిటీ ఈ పవిత్ర స్థలాన్ని, ఈ సమాజాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తిరువళ్ళూరు పద్మావతి, కార్పొరేటర్ శ్రీవల్లి, రావెళ్ల వెంకటయ్య, అధ్యక్షులు జంపని రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు కొలగాని నందవీర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కందుకూరి ఎన్.సుధాకరబాబు, కార్యదర్శి పూసపాటి గిరిధర్, కోశాధికారి కందేపు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-తాడేపల్లి: చిర్రావూరు పంచాయతీ కార్యాలయంలో టీడీపీ గ్రామ అధ్యక్షులు కాసరగడ్డ శ్రీనివాసరావు, వాసన సీతారామమ్మ-అంజయ్య మెమోరియల్ ట్రస్ట్, అనురాగ్ హెల్త్ కేర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా వైద్య శిబిరాన్ని కూటమి నాయకులు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ యువత గుండె వైద్య శిబిరంలో 100 మందికి ఈసీజీ, ఎకో, బీపీ, షుగర్ వంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే స్త్రీలకు హైరిస్క్ ప్రెగ్నెన్సీ పరీక్షలు కూడా నిర్వహించినట్లు తెలిపారు. కూటమి నాయకులు నలిపోయిన శ్రీనివాసరావు, మక్కపాటి ఏసు ప్రసాద్, లాల్చంద్, అంకం కాశీ కృష్ణ, అను రాగ్ హెల్త్ కేర్ ఎండీ డాక్టర్ వి.నాగమల్లేశ్వరరావు, ఎండీడీఎం కార్డియాలజీ డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ లీనా, డాక్టర్ అతిర, మేనేజర్ డాక్టర్ ఎస్.గోవర్ధన్‌రావు, సిబ్బంది దీప్య, మాధవి, శాంతి, అజయ్, శ్రావ్య, రేవతి పాల్గొన్నారు.

నోట్: ఈ వార్తను ప్రచురించగలరు.

జీఎస్టీపై అవగాహన

విశాలాంధ్ర-ఫిరంగిపురం : మండలంలోని మెరికపూడి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో గురువారం సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యం, జీవిత భీమా, మందులపై 12 శాతం పన్ను పూర్తిగా తొలగించడంతో ప్రతిఒక్కరికి గణనీయమైన పొదుపు లభిస్తుందని పంచాయతీ కార్యదర్శి కొల్లి విష్ణువర్ధన్ రావు తెలిపారు. మునగపాడు కార్యదర్శి జి.రమాకాంత్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పల్లపాటి లింగరాజు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం దేవ కృప, ఆశా కార్యకర్తలు అనూష, అరుణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నోట్ : ఈ వార్తను ఫొటోతో ప్రచురించగలరు.

అంబేద్కర్ విగ్రహంపై దాడి.. రాజ్యాంగంపై దాడే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: చిత్తూరు జిల్లా దేవరపల్లిలో వైసీపీ నేతలు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ కూటమి దళిత నాయకులు గురువారం స్థానిక లాడ్జి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం నిరసన ప్రదర్శన నిర్వహించారు. కూటమి నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహంపై దాడి అంటే రాజ్యాంగంపై జరిగిన దాడి అంటూ విరుచుకుపడ్డారు. జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, మానుకొండ శివప్రసాద్, కనపర్తి శ్రీనివాసరావు, గుడిమెట్ల దయారత్నం, సోపాటి రత్నం, లక్ష్మి శైలజా గౌడ్, కొమ్మినేని కోటేశ్వరరావు, యర్రగోపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రమణకు టీడీపీ నాయకుల సత్కారం

విశాలాంధ్ర-తాడేపల్లి : శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా నియమితులైన రమణను గురువారం సాయంత్రం టీడీపీ తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్, ఇతర టీడీపీ నాయకులు రాష్ట్ర టీడీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు రమణకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గుండిమెడ గ్రామ పార్టీ అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు, చిర్రావూరు గ్రామ పార్టీ అధ్యక్షులు కాసరగడ్డ శ్రీనివాసరావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి నల్లిబోయిన శ్రీనివాసరావు, మక్కపాటి ఏసు ప్రసాద్, చిర్రావూరు గ్రామ ఉపాధ్యక్షులు మక్కపాటి వెంకట కృష్ణారావు, దావులూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ డీఎస్పీకి కాళహస్తి నివాళి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రిటైర్డ్ డీఎస్పీ ఎన్.గోపాలరావు స్థానిక అరండల్‌పేటలో ఉన్న తన స్వగృహం నందు తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆఫ్ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వైస్ ప్రెసిడెంట్ ఎం.రంగ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ కాళహస్తి సత్యనారాయణ, కోశాధికారి డాక్టర్ కెవి నారాయణలు గురువారం గోపాలరావు పార్థీవ దేహానికి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1961లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా పోలీస్ శాఖలో చేరిన ఎన్.గోపాలరావు ఎస్ఐ, సీఐ, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీగా పదోన్నతులు పొంది గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, ఏలూరు తదితర ప్రాంతాలలో ఉద్యోగం చేసి పదవీవిరమణ గావించారు. గోపాలరావు మరణానికి అసోసియేషన్ అధ్యక్షులు, రిటైర్డ్ డీజీపీ డాక్టర్ మాలకొండయ్య, గౌరవాధ్యక్షులు డాక్టర్ సీఆర్ నాయుడు, రిటైర్డ్ ఐజీపీ, వైస్ ప్రెసిడెంట్ ఎ.రవిచంద్ర, తదితర కార్యవర్గ సభ్యులు ఆంధ్రప్రదేశ్ విశ్రాంత పోలీస్ ఆఫీసర్ల సంఘం తరుపున ప్రగాఢ సంతాపం తెలియజేసి వారి ఆత్మకు శాంతి కలుగాలని కోరారు. గోపాలరావుకు భార్య, నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

పరిపూర్ణ వ్యక్తిత్వానికి ఎన్‌సీసీ దోహదం

విశాలాంధ్ర-మంగళగిరి : సమాజం పట్ల బాధ్యతతో పాటు క్రమశిక్షణాయుతమైన పరిపూర్ణ వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) ముఖ్యపాత్ర పోషిస్తుందని 22(ఏ) ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎ.ఉదయ కుమార్ పేర్కొన్నారు. స్థానిక నాగార్జున నగర్‌లోని ఎస్ఎస్‌వీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఎన్‌సీసీ కొత్త రైజింగ్ కార్యక్రమంను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కల్నల్ ఎ.ఉదయ కుమార్, లెఫ్టినెంట్ కల్నల్ జె.మహేష్ హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగాఉదయ కుమార్ మాట్లాడుతూ ఎస్ఎస్ వీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఎన్‌సీసీ విభాగాన్ని ప్రారంభించటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కొత్త యూనిట్‌లో మొత్తం 50 మంది క్యాడెట్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. దేశంలో 1948లో ఎన్‌సీసీ ఏర్పాటైనదని, సైన్యంలో సిబ్బంది కొరత తీర్చడమే కాకుండా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి భావాలు పెంపొందించడమే దీని ప్రధాన లక్ష్యమని వివరించారు. ఎన్‌సీసీ 'సెకండ్ లైన్ ఆఫ్ డిఫెన్స్'గా భావించబడుతుందని, దీని ద్వారా విద్యార్థులు సైనిక, సామాజిక, సాంస్కృతిక అంశాలపై అవగాహన పెంపొందించుకొని సమాజ సేవ పట్ల చైతన్యవంతులవుతారని చెప్పారు. సుబేదార్ ఎన్‌బీ విప్పన్ కుమార్, జి.నాగరాజు, నాగరాజ్, ఎన్.రాములు, సీటీఓ బషీర్ బాషా, స్కూల్ ప్రిన్సిపల్ ప్రసన్న రాణి జాయ్, మేనేజర్ మనోహర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్‌లో జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక నరసరావుపేట రోడ్డులోని ఎన్ఎస్పి జడ్పీ హైస్కూల్‌లో స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఆటల పోటీలలో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు వాలీబాల్, కబడ్డీ, యోగ, షటిల్, బ్యాడ్మింటన్ విభాగాల్లో చక్కటి ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో ఎన్నికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో సెలెక్ట్ అయిన విద్యార్థులు డివిజన్ పరిధిలో ఆడుతారని తెలిపారు. క్రీడలలో గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, క్రీడాకారులలో క్రీడా స్ఫూర్తి ముఖ్యమని అన్నారు. అనంతరం ఎన్నికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ యోగయ్య, పి.ఈ.టి. జోనా నాయక్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆశ్రమంలో దివ్యాంగులకు అన్నదానం

విశాలాంధ్ర-దాచేపల్లి : పిన్నెల్లిలోని మదర్ కేర్ వికలాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో నడుపుతున్న ఆశ్రమంలో 50 మందికిపైగా ఉన్న దివ్యాంగులకు గురువారం దాచేపల్లి ఎంఈఓ-2 పినాకపాణి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నేతలు వట్టిపు నాగేశ్వరరావు, పప్పుల పెరల్సన్, తగరం ఆనంద్ కుమార్‌తో పాటు ఆశ్రమం నిర్వాహకులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై ప్రదర్శన

విశాలాంధ్ర-దాచేపల్లి : ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమాలపై నిర్వహిస్తున్న ప్రచారంలో భాగంగా గురువారం నారాయణపురంలోని సరస్వతి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా జీఎస్టీ నోడల్ ఆఫీసర్ శివశంకర్ మాట్లాడుతూ జీఎస్టీ వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. దీనిపై మరింత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉల్లంగుల వెంకటేశ్వర్‌రావు, కళాశాల ప్రిన్సిపాల్ కోట సాయన్నతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ సుగుణకు సన్మానం

విశాలాంధ్ర-దుర్గి : మండలానికి నూతనంగా వచ్చిన ఎంపీడీఓ పి.సుగుణను ఉపాధి హామీ కార్యాలయం ఏపీవో మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సన్మానించి, స్వీట్ బాక్స్ అందజేసి అభినందించారు. అనంతరం ఆమె పథకం కింద ఏఏ పనులు జరుగుతున్నాయో ఏపీఓను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకంలో మండలం రెడ్ మార్క్‌లో ఉండకూడదన్నారు. సన్మానించిన వారిలో ఏపీఓ మల్లిఖార్జునరావు, క్లస్టర్ టీఏ గోవిందరాజులు, టీఏ గోవిందు నాయక్, కంప్యూటర్ ఆపరేటర్ నాగమణి, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

పశువైద్యశాల సిబ్బంది ఆధ్వర్యంలో:

ఎంపీడీఓ పి.సుగుణను పశువైద్యశాల కార్యాలయం డాక్టర్ దిలీప్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమెను శాలువాతో సన్మానించి, స్వీట్ బాక్స్ అందజేసి అభినందించారు. సన్మానించిన వారిలో డాక్టర్ దిలీప్, వీఎల్ఓ ఏఆర్ శ్రీనివాసరావు, వెటర్నరీ అసిస్టెంట్లు సంతోషిబాయి(ధర్మవరం), నాగసాయి(ఓబులేశునిపల్లె), అనురాధ(దుర్గి), నీలిమ(ముటుకూరు-2) ఉన్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన

విశాలాంధ్ర-వినుకొండ: మనకున్న దాంట్లో కొంత సమాజం కోసం ఖర్చు చేస్తే ఆ తృప్తిని, ఆనందాన్ని వర్ణించడానికి భాష చాలదని రోటరీ క్లబ్ వినుకొండ సభ్యులు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం కృషిచేస్తున్న విశ్రాంత ఉపాధ్యాయులు గొంట్ల నాగేంద్రుడు మాష్టారు అన్నారు. ఆయన సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ వారు శావల్యాపురం మండలం పొట్లూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సెస్, ఈపూరు మండలం కొచ్చర్ల ప్రాథమిక పాఠశాలకు అవసరమైన ఆఫీస్ బీరువాను బహూకరించారు. ఈ సందర్భంగా దాత నాగేంద్రుడు మాస్టారు ని ప్రధానోపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా ముఖ్యులు అలా శ్రీనివాసరావు, చిరుమామిళ్ల కోటేశ్వరరావు, ముత్తినేని గిరిబాబు, ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణమ్మ, అబ్బూరి పూర్ణ చంద్రరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులకు రూ.9 కోట్ల కేటాయింపు : ప్రత్తిపాటి



విశాలాంధ్ర-చిలకలూరిపేట: కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు.. ప్రజలకు అవసరమైన కనీస వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని, చంద్రబాబు నాయకత్వంలో సంక్షేమం.. అభివృద్ధి కలగలసిన సుపరిపాలనతో ప్రజలు సంతోషంగా ఉన్నారని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆర్థిక సమస్యలు వేధిస్తున్నా కూడా ప్రజలకు ఇబ్బంది కలగడకూడదన్న సదుద్దేశంతోనే ఆర్‌&బీ రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం సకాలంలో నిధులు కేటాయించిందన్నారు. నియోజకవర్గంలోని రోడ్ల మరమ్మతులు, ప్యాచ్ వర్క్‌ల నిమిత్తం ప్రభుత్వం రూ.9 కోట్లు మంజూరు చేయడంపై ఆయన హర్షం వ్యక్తంచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల మరమ్మతులకు బుధవారం ప్రభుత్వం రూ.వెయ్యికోట్లు విడుదల చేసిందని తెలిపారు. దింతెనపాడు - సాతులూరు ఆర్అండ్ బీ రోడ్డు మరమ్మతులకు రూ.5 కోట్లు, చిలకలూరిపేటలోని టిడ్కో గృహాల సమీపం నుంచి కమ్మ వారిపాలెం, కట్టుబడివారిపాలెం మీదుగా యూటీ కూడలి వరకు ఉన్న రోడ్డు మరమ్మతులు, వీ.ఎన్.పీ రోడ్డు నుంచి గణపవరం మీదుగా వేలూరు వరకు ఉన్న రోడ్డు మరమ్మతులకు మరో రూ.4 కోట్లు కేటాయించినట్టు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల విజ్ఞప్తులపై స్పందించి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

జీఎస్టీపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-రెంటచింతల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ 2.0 సంస్కరణలలో భాగంగా అమలుచేస్తున్న సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు అవగాహన కలిగిఉండాలని స్థానిక పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ఎం.ఫణికుమార్ కోరారు. గురువారం పీహెచ్‌సీ నుంచి గ్రామ పురవీధులలో అవగాహన ర్యాలీని చేపట్టి మాట్లాడారు. జీఎస్టీ 2.0 సంస్కరణల కారణంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఆర్థిక వెలుసుబాటు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ ఏడి శర్మ, ఎ.ఆంజనేయులు, మలేరియా ఆరోగ్య పరవేక్షకులు చెన్నంశెట్టి అంకమ్మరావు, హెచ్‌వీ లక్ష్మి ప్రసన్న, హెల్త్ అసిస్టెంట్లు భానిసా, విజయలక్ష్మి, ఎల్లి దుర్గారావు, ఆరోగ్య సిబ్బంది మౌనిక, హెచ్‌వీ నరేష్, సులోచన, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మండల స్థాయి ఆటల పోటీలు

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న మండల స్థాయి ఆటల పోటీలు గురువారంతో ముగిశాయి. రెండవ రోజు క్రీడాకారులకు అండర్-14, అండర్-17 విభాగాలలో బాలబాలికలకు వేర్వేరుగా రన్నింగ్, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, ట్రిపుల్ జంప్ వంటి క్రీడలు నిర్వహించారు. రెండవ రోజు కూడా ఉత్సాహభరిత వాతావరణంలో ఆటల పోటీలు జరిగాయి. ఈ పోటీలను విద్యార్థులు ఆసక్తికరంగా తిలకించారు. ఈ పోటీలను ప్రధానోపాధ్యాయులు బీఎం సుభాని పర్యవేక్షించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారిని మండల స్థాయి టీంగా తయారు చేసి డివిజన్ స్థాయిలో జరిగే ఆటల పోటీలకు పంపుతారని ఆయన తెలిపారు. ఈ పోటీలను వ్యాయామ ఉపాధ్యాయులు సైదయ్య, పుల్లయ్య, రమాదేవి తదితరులు నిర్వహించారు.

సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-పెదకూరపాడు : 75 తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామంలో గురువారం సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ బూతం నరసయ్య మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్ ప్రభుత్వం సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వలన ఏపీలో డబుల్ బెనిఫిట్స్ వ్యవసాయ పనిముట్లు వ్యవసాయ ట్రాక్టర్లు రూ.40 వేల నుంచి రూ.60 వేల వరకు తగ్గుతుందని, నిత్యవసర ధరలు తగ్గుతాయని పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలియపరిచారు. డాక్టర్ కె.ప్రమీల మాట్లాడుతూ వైద్య పరికరాలపై, ఆయుర్వేద మందులు, అల్లోపతి మందులపై జీఎస్టీ తగ్గించడం వలన పేదవారికి ఎంతో లాభం చేకూరుస్తుందని, ప్రాణాపాయ మందులు, యోగాకు సంబంధించిన వస్తువులపై పూర్తిగా జీఎస్టీ ఎత్తివేశారన్నారు. ప్రియదర్శిని మాట్లాడుతూ కంటి అద్దాలపై జీఎస్టీ తగ్గించారని, ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సూపర్‌వైజర్ దిలీప్ కుమార్, కె.శ్రీనివాసరావు, సుభాషిని, షేక్ అహ్మద్, దుర్గ, ఎం.శివ లీల, ఎం.ఉదయలక్ష్మి, టి.వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్ బాధితులకు వైద్య శిబిరం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: గుండయ్య తోటలో ఉన్న రోష్ని సర్వీసింగ్ సొసైటీలో ఆరా ఫౌండేషన్ సహకారంతో హెచ్ఐవీ, ఎయిడ్స్‌తో జీవించే వారి కోసం ఒక ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి, పదవ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ హెచ్ఐవీ సోకినంత మాత్రాన ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని, ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ మానసికంగా ధైర్యంగా ఉండాలని సూచించారు. వారికి ఎటువంటి సమస్యలు ఉన్నా, ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకెళ్లి, సమస్యలు పరిష్కరించి, సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రోష్ని అధ్యక్షులు ఎస్ కే జిలాని భాష మాట్లాడుతూ ఆరా ఫౌండేషన్ సహకారంతో మూడేళ్లుగా పట్టణంలోని హెచ్ఐవీ సోకిన పిల్లలకు, పెద్దలకు మెడికల్ క్యాంపులు, పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. డాక్టర్ ఆర్.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, హెచ్ఐవీ సోకినవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్య సూత్రాలను వివరించారు. వారికి పరీక్షలు నిర్వహించి మందులు, పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐవీ కౌన్సిలర్ ఏ.వి. రమణ, అనిత, సుభాని, వాలంటరీ నాగమణి, సువార్త, వెంకటేశ్వరమ్మ, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో 19న సినీ గీతాల పోటీ

విశాలాంధ్ర - వినుకొండ : ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళాసాగరి 5 వ వార్షికోత్సవం పురస్కరించుకొని స్థానిక రోటరీ క్లబ్ ఆఫ్ వినుకొండ వారి సౌజన్యంతో ఈ నెల 19వ తేదీ ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నరసరావుపేట రోడ్డులోని జాషువా కళా ప్రాంగణం నందు రాష్ట్రస్థాయి సినీ గీతాల పోటీతో పాటు సాయంత్రం జరిగే సంగీత సభలో కళాసాగరి ఎస్.పి బాలు స్మారక పురస్కారం, పాల్ హ్యారిస్ రోటరీ సేవా పురస్కారాలు ప్రదానం చేస్తారు. ఈ సభలో వినుకొండ ప్రాంత రాజకీయ ప్రముఖులు, రోటరీకి చెందిన జిల్లా ప్రముఖులు పాల్గొంటారు. పాటల పోటీ విజేతలకు ప్రథమ బహుమతి 5 వేలు, ద్వితీయ బహుమతి 3 వేలు, తృతీయ బహుమతి 2 వేలతో పాటు మరో 5 గురికి ప్రోత్సాహక బహుమతులు రూ.1000 చొప్పున, 5 గురికి స్పెషల్ జ్యూరీ బహుమతులు రూ.500 చొప్పున ఉంటాయి. విజేతలకు అదే రోజు సాయంత్రం జరిగే సభా కార్యక్రమంలో నగదు బహుమతులతో పాటు మొమెంటోలు, శాలువాలతో సత్కారం ఉంటుంది. ఎంట్రీ ఫీజు రూ.200 ఆసక్తి కలవారు వివరాల కొరకు 9581853636ను సంప్రదించాలన్నారు.

కళాశాల విద్యార్థులకు జీఎస్టీపై అవగాహన

విశాలాంధ్ర-వినుకొండ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ప్రయోజనాల్ని దృష్టిలో పెట్టుకుని గతంలో ఉన్న జీఎస్టీ విధానాన్ని మార్పు చేసి సామాన్య ప్రజలకు ప్రయోజనకరంగా నూతన జీఎస్టీ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ జీఎస్టీ మార్పు వల్ల సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అలాగే నిత్యావసర సరుకులపై జీరో శాతం, మరికొన్ని వాటిపై ఐదు శాతం జీఎస్టీని మాత్రమే విధించటం వల్ల ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందనే విషయాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కళాశాల యాజమాన్యం జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ టాక్స్ కన్సల్టెంట్ మంత్రిరాజు అండ్ కో సంస్థ మేనేజింగ్ కో డైరెక్టర్ మంత్రిరాజు కిషోర్, రిటైర్డ్ హెచ్ఎం మరియు ప్రముఖ ప్రజా సేవకులు భాగవతుల రవికుమార్, కళాశాల ప్రిన్సిపాల్ శయదవల్లి శ్రీవల్లి పావని, డైరెక్టర్ డాక్టర్ యదవల్లి శ్రీనివాస్ శర్మ, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. మంత్రిరాజు కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ఆదాయం తగ్గినా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ విధానాన్ని తెచ్చారని, విద్యార్థులు వినియోగించే పుస్తకాలు, పెన్నులు, ఇతర విద్యాసామాగ్రిపై జీరో శాతం జీఎస్టీని తీసుకురావడం ముదావహమని అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ యదవల్లి శ్రీనివాస శర్మ మాట్లాడుతూ ఈ జీఎస్టీ విధానాన్ని తెచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలకులకు కళాశాల యాజమాన్యం తరపున మరియు మధ్యతరగతి కుటుంబ విద్యార్థుల తల్లిదండ్రుల తరపున ధన్యవాదాలు తెలిపారు.

ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయాలి : జేసీ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నియోజకవర్గ స్థాయిలో ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ (ఎస్.జి.ఎస్.ఎస్) కార్యక్రమంపై సంబంధిత అధికారులతో గురువారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. 10, 11 తేదీల్లో ఏ.సి కళాశాలలో జీఎస్టీ తగ్గిపు ధరల పట్ల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తారన్నారు. ఎగ్జిబిషన్-సేల్ ద్వారా ప్రజల్లో అవగాహన, తగ్గిన ధరల ప్రయోజనాలు తెలియజేయాలన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల వలన వివిధ రంగాల్లోని వస్తువులపై తగ్గిన పన్నుల శాతంపై ప్రజలకు అవగాహన కల్పించటానికి జిల్లాలో విస్తృత స్థాయిలో

కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఇందులో భాగంగా ప్రతి నియోజక వర్గం స్థాయిలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ పెద్ద ఎత్తున ఎగ్జిబిషన్-సేల్ ఏర్పాటు చేయాలని సూచించారు. తద్వారా ప్రజలకు స్పష్టమైన అవగాహన కలుగుతుందని, ధరల తగ్గుదలను తెలుసుకోగలరని అన్నారు. ప్రజలు అందరూ వచ్చుటకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ఎగ్జిబిషన్లను బహిరంగ ప్రదేశాలు, కళ్యాణ మండపాలు వంటి వేడుకలలో ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక పనిముట్లపై ఉన్న 12, 18 శాతం జీఎస్టీ 5 శాతానికి, పశుసంవర్ధక రంగంలో కొన్ని వస్తువులపై 12 నుండి ఐదు శాతానికి జీఎస్టీ తగ్గించడం జరిగిందని, కొన్ని వస్తువులపై ఉన్న ఐదు శాతం జీఎస్టీని పూర్తిగా రద్దు చేయడం జరిగిందని చెప్పారు. కొన్ని రకాల పాలు, పాల ఉత్పత్తులు, మాంస ఉత్పత్తులు, గడ్డి కత్తిరించే యంత్రాలు, జంతు కొవ్వులు-నూనెలు, బయోగ్యాస్ ప్లాంట్ తదితర అంశాలపై 12 నుండి ఐదు శాతానికి తగ్గించడం జరిగిందని తెలిపారు. కొన్ని రకాల పాలు, పాల ఉత్పాదకాలు, పశు ఔషధాలు, పశు వైద్య పరికరాలపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయడం జరిగిందని అన్నారు.

దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో మాక్ డ్రిల్

విశాలాంధ్ర-పెదకూరపాడు : దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో పెదకూరపాడు రైల్వే స్టేషన్‌లో గురువారం మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు డీఆర్ఎం సుద్నా సేన్ మీడియాతో మాట్లాడారు. ముఖ్యంగా రైల్వే విభాగాల మధ్య సమన్వయం, సిద్ధత, అనుకోని సంఘటనలు జరిగినప్పుడు అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన సామర్థ్యాలను పరీక్షించడం కోసం ఈ మాక్ డ్రిల్ ఉపయోగపడుతుందని అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఎక్కడైనా ఎప్పుడైనా రైల్వే ప్రమాదాలు జరిగినప్పుడు ప్రయాణికులను రక్షించటం కోసం గోల్డెన్ అవర్స్‌లో గాయపడిన వారిని తగిన రక్షణ చర్యలు, క్షతగాత్రులను, వెనువెంటనే వారికి అందించాల్సిన వైద్య సహాయం ప్రత్యక్షంగా చూపిస్తూ అందరికీ తెలియజేస్తూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్ విజయ కీర్తి, సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాసరావు, డివిజనల్ సిగ్నల్ సేఫ్టీ అధికారి రత్నాకర్, డివిజనల్ ఫైర్ సేఫ్టీ అధికారి రైల్వే ఆర్‌పీఎఫ్, జీఆర్‌పీఎఫ్, పోలీసు ఉన్నతాధికారులు, రైల్వే అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

దొంగతనాలకు పాల్పడుతున్న దంపతుల అరెస్ట్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : తాళాలు వేసి ఉన్న ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న దంపతులను కొల్లిపర పోలీసులు అరెస్ట్ చేసినట్లు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. గుంటూరు జిల్లా కొల్లిపర మండలంలో వరుసగా జరుగుతున్న దొంగతనాలపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు భర్త-భార్య కలిసి ఈ నేరాలకు పాల్పడుతున్నట్లు గుర్తించి వారిని అరెస్ట్ చేశారని చెప్పారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో దొంగల అరెస్ట్ వివరాలను ఎస్పీ వెల్లడించారు. దంపతులు కేవలం తమ సొంత ఊరు, మండలంలోనే దొంగతనాలు చేస్తూ ఎవరికి అనుమానం రాకుండా వ్యవహరించేవారన్నారు. ఇప్పటివరకు వీరి మీద 13 దొంగతనాల కేసులు నమోద

య్యాయని చెప్పారు. వీరి వద్ద నుంచి 173.19 గ్రాముల బంగారం, 226.36 గ్రాముల వెండి, రూ.2.15 లక్షల నగదు, ఒక టెలివిజన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని వివరిం చారు. వీరు పగలు రెక్కీ నిర్వహించి రాత్రిళ్లు దోపిడీ చేసే పద్ధతిని అనుసరించేవారని చెప్పారు. దొంగతనాల ద్వారా సంపాదించిన సొమ్మును జల్సాలకు, వ్యక్తిగత అవసరాలకు వినియోగించేవారని విచారణలో తేలిందన్నారు. తూము లూరు గ్రామానికి చెందిన మాటూరి మధుసూధనరావు కుటుంబ సభ్యులు గత నెల 28న ఊరు వెళ్ళి, ఈ నెల 2న తిరిగి వచ్చి చూడగా ఇంటి తలుపులు పగులగొట్టి బీరువాలోని బంగారు ఆభరణాలు దొంగతనం చేయబడినట్లు గుర్తించారని, ఈ మేరకు కొల్లిపర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు అయిందన్నారు. తెనాలి డీఎస్పీ జనార్ధన్, తెనాలి రూరల్ సీఐ ఉమేష్ ఆధ్వర్యంలో కొల్లిపర ఎస్సై కోటేశ్వరరావు, సిబ్బంది దర్యాప్తు ప్రారంభించి సీసీ కెమెరా దృశ్యాలు, ఇతర సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితుడు కటారి వెంకటేశ్వర్లును అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. విచారణలో అతను ఈ దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకోవడంతో పాటు గతంలో కూడా కొల్లిపర మండలంలోని వివిధ గ్రామాల్లో 13 దొంగతనాలు చేసినట్లు అంగీకరించాడన్నారు. అతను దొంగిలించిన సొత్తులో కొంత భాగం తన భార్య కటారి తేజనాగమణికు ఇవ్వగా ఆమె దానిని దాచిపెట్టినట్లు బయటపడిందని, ఇద్దరినీ పోలీసులు అరెస్ట్ చేశారని చెప్పారు. ఈ కేసు దర్యాప్తులో దిశానిర్దేశం చేసినా... పర్యవేక్షించిన, కీలక పాత్ర పోషించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

జీఎస్టీపై అవగాహన కార్యక్రమాలు

విశాలాంధ్ర-తెనాలి : సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెనాలిలోని జిల్లా ప్రభుత్వ వైద్య శాలలో సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి ఆధ్వర్యంలో జీఎస్టీ టూ పాయింట్ జీరోపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా జీఎస్టీ తగ్గింపు వలన సామాన్యులకు అందుబాటులోకి వచ్చిన ఔషధాలు, హెల్త్ ఇన్సూరెన్స్ తదితర వస్తువుల గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మారిన జియస్‌టి వల్ల తగ్గిన వస్తువుల ధరలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ నరేంద్ర సింగ్, పీడియాట్రీషియన్ డాక్టర్ రామాంజనేయులు, డాక్టర్ రాధాభాయ్, నర్సింగ్ సూపరింటెండెంట్ రాజేశ్వరి, జిల్లా ఫార్మసి సూపర్‌వైజర్ ఝాన్సీలక్ష్మి, హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులు, ఫార్మసి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెడికల్ షాపు హెల్త్ న్సూరెన్స్ సిబ్బంది, శానిటరీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏయస్ఎన్ ఫార్మసి కళాశాలలో...

స్థానిక బుర్రిపాలెం రోడ్‌లోని ఏయస్ఎన్ ఫార్మసీ కళాశాలలో విద్యార్థులలో జీఎస్టీపై అవగాహన పెంచే ఉద్దేశ్యంతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేశారు. జీఎస్టీ తగ్గింపు వలన ప్రజలకు కలిగే లాభాల గురించి చర్చించారు. ముఖ్యంగా మందులు, ఆరోగ్యభీమా పాలసీలు, స్టేషనరీ వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాల వంటి వాటిపై జియస్‌టి తగించినందుకు ప్రజలకు ఎంతో లాభం చేకూరుతుందని చెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేలపాడు గ్రామ పంచాయితీ కార్యదర్శి జె.శ్రీనివాస్ హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకట రమణ, ఎన్‌యస్‌యస్ యూనిట్ 1 మరియు 2 ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ టి.జ్యోగిబసు, కె.కళ్యాణ్ చక్రవర్తి, హాస్పిటల్ ఇన్‌ఛార్జి జి.నందగోపాలకృష్ణ, పి.భార్గవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

కె.చంద్రకళ పి.జి.కళాశాలలో...

స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని కె.చంద్రకళ పి.జి. కళాశాల, కె.యస్ఆర్. అండ్ కె.ఆర్.కె. కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, యస్.ఆర్.కె. అండ్ కె.యస్.ఆర్. గుప్తా కళాశాల ఫార్మసి మరియు కె.సి. అండ్ బి.వి. కాలేజ్ ఆఫ్ ఫార్మసి కళాశాలలోని విద్యార్థులు జీఎస్టీపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా తేలప్రోలు ఎంపిడిఓ అత్తోట దీప్తి, తేలప్రోలు గ్రామ పంచాయితీ ఇన్‌ఛార్జి జె.శ్రీనివాసరావు హాజరయ్యారు. ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ యం.దుర్గారావు, పిజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.నరేష్, బి.యడ్.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆసియా, మేనేజర్ డి.శ్రీనివాసరావు, యన్.యస్.యస్. ప్రోగ్రాం ఆఫీసర్ వి.శ్రీనివాస్ నాయక్ పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తెనాలి వారి కోర్టులో
ఐ.ఏ. 68/2025 ఇన్ ఓ.యస్. నెం. 134/2020
బిట్వీన్ :
గెద్దాడ మురళి ...పిటీషనర్/వాది
మరియు
పులిపర్తి హరిబాబు ....రెస్పాండెంట్/ప్రతివాది
To,
పులిపర్తి హరిబాబు, S/o.నాగభూషణం, R/o. కొత్తపేట, గుంటూరు, గుంటూరు జిల్లా.
పై నెంబరు ఐ.ఏ.68/2025 పిటీషన్‌లో శ్రీకోర్టువారు పంపుచున్న నోటీసులను రెస్పాండెంట్ అయిన మీరు బుద్ధిపూర్వకంగా త్రిప్పి పంపుచున్నందున కోర్టు వారు మీకు పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసును ఆర్డర్ వేసినారు. కావున **ది.22-10-2025 ఉ॥గం॥ 10-30ని॥**లకు పై కోర్టు నందు స్వయంగా కాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపవలెను. లేనియెడల పై దావా మీకు పరోక్షముగా తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా తేది. 22-10-2025
ఎ.పి పూర్ణా రెడ్డి, యస్.బి నిఖిల్
పిటీషనరు/వాది తరుపు అడ్వకేట్, తెనాలి, సెల్: 9010439368

మహారాజశ్రీ తెనాలి 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 712/2024
బిట్వీన్ :
Gollapudi Dhana Lakshmi ....వాది
ఎదిరి
Thullimilli Gopi ....ప్రతివాది
To,
Thullimilli Gopi, S/o.Chinthaiah, Yadava Palem, Athota(V), Kollipara (Md) Guntur District.
పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను సమన్లు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తము శ్రీ కోర్టువారు ఆర్డరువేస్తూ మీ హాజరు కొరకు **ది.15-10-2025** తేదికి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు **ఉ॥గం॥10-30ని॥**లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షమున విచారించి తీర్మానించబడును. (శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా తేది. 15-10-2025
యస్.బి. నిఖిల్, వాది తరుపు అడ్వకేట్
తెనాలి, సెల్: 9010439368

CHANGE OF NAME
I, **SHEIK SHOUQAT ALI** (Old Name), S/o. **SHEIK BAJEET**, Resident of Door No:5-60-22, Cobald Peta, 5th Line, Guntur - 522002, Guntur District, Andhra Pradesh. I have changed my name as **SHAIK SHOWKAT ALI** (New Name) S/o. **SHEIK BAJEET**. Hereafter my name is known as **SHAIK SHOWKAT ALI** (New Name) S/o. **SHEIK BAJEET**.

CHANGE OF NAME
I, **FATIMUNNISA** (Old Name), W/o. **SHAIK SHOWKAT ALI**, Resident of Door No:5-60-22, Cobald Peta, 5th Line, Guntur - 522002, Guntur District, Andhra Pradesh. I have changed my name as **SHAIK FATHIMA** (New Name) W/o. **SHAIK SHOWKAT ALI**. Hereafter my name is known as **SHAIK FATHIMA** (New Name) W/o. **SHAIK SHOWKAT ALI**.

CHANGE OF NAME
I, **SURASANI RAJESWARI (New Name),** Previously called as **Kolukula Rajeswari (Old Name),** Employee, R/o. Flat No.201, SNR Residency, Reddy Nagar, Narasaraopet, Palnadu District - 522601, A.P., I have changed my name from **Kolukula Rajeswari (Old Name) to SURASANI RAJESWARI (New Name).** Hereafter all documents & correspondence will be continued with **SURASANI RAJESWARI (New Name).**

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) : గురజాల వారి కోర్టు నందు
ఇ.పి.నెం. 43/2025
బిట్వీన్:
అరిగెల అమరలింగయ్య ...పిటీషనర్
వర్సెస్
మమ్ము శ్రీనివాసరావు వగైయిరా ...రెస్పాండెంట్లు
To,
1)Mammu Srinivasa Rao, S/o.Manneiah, Hindu, aged 52 years, R/o.Kolagutla(V), Durgi(Md), Palnadu Dt. business, 2) Adapala Seshamma, W/o.Venu, Hindu, aged 40 years, cultivation, R/o.Kancharagunta(V), Durgi (Md), palnadu Dt., 3)Sajjala Venkatravamma, W/o. Srinivasa Rao, Hindu, aged 47 years, business, R/o.Kancharagunta(V),Durgi(Md),palnadu Dr., 4) Madasu Kondalu, S/o.Yarragondaiah, Hindu, aged 48 years, business, R/o.Kancharagunta(V), Durgi (Md), palnadu Dt.,5)Madasu Ramu, S/o. Eswaraiah, Hindu, aged 32years, business, R/o.Kancharagunta(V), Durgi(Md), palnadu Dt.,6)Arigela Venkateswarlu, S/o.Chinna Nagaiah, Hindu, aged 48 years, business, R/o.Kancharagunta(V),Durgi (Md), palnadu Dt., 7)Koppula Venkateswarlu, S/o.Nasaraiah, Hindu, aged 65 years, business, R/o.Kancharagunta(V), Durgi(Md), palnadu Dt.,8)Vankamalla Sivaiah, S/o. Srinivasa Rao, Hindu, aged 32years, business, R/o. Kancharagunta(V),Durgi(Md),palnadu Dt.,9) Vankamalla Mahalakshmamma, W/o.Punnaiah, Hindu, aged 70 years, business, R/o.Kancharagunta (V), Durgi Md), palnadu Dt.,10)Sripathi Brahmaiah, S/o.Chandraiah, Hindu, aged 52 years, business, R/o. Kancharagunta(V),Durgi(Md),palnadu Dt., 11)Madasu Ademma, W/o. Venkaiah, Hindu, aged 65 years, business, R/o.Kancharagunta(V), Durgi(Md), palnadu Dt.,12)Arigela Lakshmamma, W/o. Venkateswarlu, Hindu, aged 60 years, business, R/o.Kancharagunta(V),Durgi(Md),palnadu Dt., 13) Kusiminchi Sivaiah, S/o.Hussain, Hindu, aged 38 years, business, R/o.Kancharagunta(V), Durgi(Md), palnadu Dt.,14)Gopidesi Nagaraju, S/o.Siddaiah, Hindu, aged 55 years, business, R/o.Terala (V), Durgi (Md),palnadu Dt.,15)Jinkala Ramadevi, W/o. Govindaraju, Hindu, aged 45 years, business, R/o. Terala(V), Durgi(Md), palnadu Dt.,16.Payyavula Srinivasa Rao, Hindu, 46 years, Finance business, near Police station, R/o.Karampudi (V & Md), Palnadu Dt.,17)Sripathi Veeravanitha, W/o.Veera Narayana, Hindu, aged 28 years, business, R/o.Kancharagunta (V), Durgi (Md), palnadu Dt.,18)Bontha Chandraiah, S/o.Venkaiah,Hindu,aged 48years, business, R/o. Kancharagunta(V), Durgi(Md), palnadu Dt., 19) Gopidevi Masthanamma, W/o.Siddaiah, Hindu, aged 70years, business, R/o.Kancharagunta(V), Durgi (Md), palnadu Dt., 20)Voosa Ashok, S/o.Ramanaiah, Hindu, aged 35 years, business, R/o. Kancharagunta (V), Durgi(Md),palnadu Dt.,21.Puram Venkateswarlu, S/o.Peddulu, Hindu, aged 43years, business, R/o. Pedagarlapadu(V), Dachepalli(Md), Palnadu Dt., 22)Karpurapu Manikanta, S/o.Srinivasa Rao, Hindu, 43years, business, R/o.Pedagarlapadu(V), Dachepalli(Md), Palnadu Dt.,23) Arigela Sambasiva Rao, S/o. Atcha Rao, Hindu, aged 33 years, business, R/o.Kancharagunta(V), Durgi(Md), palnadu Dt., 24) Karpurapu Brahmaiah, S/o.Sanjeeva Rao, Hindu, aged 42 years, business, R/o.Pedagarlapadu(V), Dachepalli (Md), Palnadu Dt., 25) S.V.Subrah Manyam, Pro. Of Shanmukh Jewellers, Hindu, aged 40years, R/o.main Road, Karampudi(V&Md), Palnadu Dt.,26)Marasu Subba Rao, S/o.Sankaraiah, Hindu, aged 28 years, cultivation, R/o.Kancharagunta (V), Durgi (Md), palnadu Dt.,27)Madasu Narasamma, W/o. Lakshmaiah, Hindu, aged 66 years, cultivation, R/o. Kancharagunta (V), Durgi (Md), palnadu Dt.
పై నంబరు ఐ.పి మీ అందరిపై దాఖలు చేయబడి పిటీషనర్‌ని, ఇన్‌సాల్వెంటుగా డిక్లేరు చేయమని కోరుతూ పిటీషన్ వేయగా శ్రీ కోర్టు వారు రెస్పాండెంట్లు అయిన, మీ అందరికీ జనరల్ నోటీసుల నిమిత్తం ప్రకటన కొరకు ఆర్డర్‌వేయగా **ది. 23-10-2025**వ తేదీన **ఉ॥గం॥10:30ని॥**లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడర్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలను తెలియజేయని యెడల మీ పరోక్షమందు పై ఐ.పి తీర్మానించబడునని తెలియజేయడమైనది.
వాయిదా : 23-10-2025.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
నిమ్మల శ్యామలా దేవి, పిటిషనర్ తరపు న్యాయవాది.
గురజాల-522415. సెల్: 8096993546

నగదు రహిత చికిత్సను అందించాలి

జేసీకి ఏపీ జీఈఏ నాయకుల వినతి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఉద్యోగ, ఉపాధ్యాయ, విశ్రాంతి ఉద్యోగులకు నెట్ వర్క్ హాస్పిటల్స్‌లో నగదు రహిత వైద్య చికిత్సలు పూర్తి స్థాయిలో అందించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ)గుంటూరు జిల్లా అధ్య క్షులు సయ్యద్ చాంద్‌బాషా, నాయకులు, కార్యవర్గ సభ్యులు జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీ ఉత్సవకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏపీ జీఈఏ నాయకులు మాట్లాడుతూ నెట్‌వర్క్ హాస్పిటల్స్ యాజమాన్యంతో సమావేశం ఏర్పాటు చేసి పకడ్బందీగా నగదు రహిత వైద్య చికిత్సను అందించే విధంగా కృషి చేయాలన్నారు. స్పందించిన జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీ ఉత్సవ తప్పనిసరిగా హాస్పిటల్ యాజమాన్యంతో సమావేశం ఏర్పాటు చేయించి పూర్తి స్థాయిలో నగదు రహిత వైద్య సేవలు అందేలా చేస్తానని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు యు.సుమిత్రాదేవి, జిల్లా సంయుక్త కార్యదర్శి కోటా సాహెబ్, వి.కార్తీక్, నగరశాఖ ఆర్గనైజింగ్ కార్య దర్శి ఈశ్వర్ ప్రసాద్, నగరశాఖ ఉపాధ్యక్షులు నాగారాజు, కోశాధికారి, శ్రీనివాస్, మహిళా విభాగం నాయకులు రమణి, మయూరి పాల్గొన్నారు.

మరింత అందుబాటులోకి వైద్యం: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-మంగళగిరి : సామాన్య ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించాలన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య పరీక్షలు, ప్రాణాంతకరమైన మందులపై జీఎస్టీని గణనీయంగా తగ్గించాయని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. గురువారం మంగళగిరి పట్టణంలోని కొప్పురావు కాలనీ యూపీహెచ్‌సీ సెంటర్, రత్నాల చెరువు వద్ద భావన ఋషి ఆలయంలో జరిగిన 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అదనపు కమిషనర్ కె.శకుంతల అధ్యక్షతన జరిగిన సదస్సులో సూపర్ జీఎస్టీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య కరమైన జీవితం కోసం కూటమి ప్రభుత్వం సాధారణ మందులపై జీఎస్టీని భారీగా తగ్గించిందన్నారు. గతంలో వైద్య పరీక్షలపై 12 శాతం ఉన్న జీఎస్టీని 5 శాతానికి, ప్రాణాంతక మందులపై 12 శాతం ఉన్నదాన్ని జీరో శాతానికి తగ్గించిందని చెప్పారు. రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి వైద్యం అనేది నిత్యావసరం. తక్కువ ఖర్చుతో అందరికీ వైద్యం అందించాలన్న ఉద్దేశంతో జీఎస్టీ తగ్గించడం కూటమి ప్రభుత్వ ప్రజా మిత్ర నిర్ణయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు పడవల మహేష్, కార్పొరేషన్ కమిషనర్ అలీం భాష, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ పద్మనాభం, టీడీపీ నాయకులు షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా.. పార్కు సెంటర్

విశాలాంధ్ర-మాచర్ల : పట్టణంలోని పార్క్ సెంటర్ ప్రమాదభరితంగా మారింది. నిత్యం వేలాది మంది పాదచారులతోపాటు వందలాది వాహనాలు ఈ సెంటర్ నుంచి రాకపోకలు సాగిస్తుంటాయి. ఒకవైపు కూరగాయల మార్కెట్, మరోవైపు నిత్యం రద్దీగా ఉండే రామాటాకీస్ వీధి ఉండటంతో ఇక్కడ ట్రాఫిక్ సమస్య చెప్పలేనిదిగా మారింది. నిత్యం పద్మవ్యూహాన్ని తలపిస్తున్న పార్కు సెంటర్‌లో ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాల్సిన అధికారులు ఆ దిశలో కనబడటం లేదు. దీంతో రోడ్డుపైనే ఆటోలు, తోపుడుబండ్ల చిరువ్యాపారులు, మరోవైపు ద్విచక్ర వాహనాలను అక్కడే పార్కింగ్ చేయడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఆ ప్రాంతంలోని షాపుల యజమానులు సుమారు 20 అడుగుల మేర ప్రభుత్వ స్థలాన్ని అద్దెకు ఇచ్చుకోవడంతో పార్క్ సెంటర్ రోడ్డు ఇరుకుగా మారింది. దీంతో పార్కు సెంటర్ వంపు రోడ్డులో ప్రమాదాలకు గురై పలువురు ప్రాణాలు పోగొట్టుకున్న ఘటనలు లేకపోలేదని, ఇప్పటికైనా పార్కు సెంటర్‌లోని ఆక్రమణలను తొలగించి ప్రాణాలను కాపాడాలని పట్టణవాసులు కోరుతున్నారు.

బోధనేతర పనులు బహిష్కరిస్తున్నాం: ఫ్యాప్టో

విశాలాంధ్ర-చిలకలూరిపేట: బోధనేతర పనులు బహిష్కరిస్తున్నట్లు ఫ్యాప్టో నాయకులు ప్రకటించారు. ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆంధ్రప్రదేశ్(ఫ్యాప్టో) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యా ప్తంగా ఏడో తేదీన జరిగిన ధర్నా శిబిరంలో తీర్మా నించిన మేరకు గురువారం మండల స్థాయిలో మండల విద్యాశాఖ అధికారికి బోధనే తరపనులను బహిష్కరిస్తున్నట్లుగా చిలకలూ రిపేట మండల విద్యాశాఖ అధికారి వీఈవీఎస్ రత్న కళకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయు లను బోధనకే పరిమితం చేయాలని, అన్ని రకాల యాప్‌లను రద్దు చేయాలని, పని ఒత్తిడి తగ్గిం చాలని, మూల్యాంకన పుస్తకాలు రద్దు చేయాలని, గూగుల్ షీట్స్ నింపడం, విద్యా శక్తి. జీఎస్టీ. సీజనల్ ప్రచారాలు చేయమని బోధనేతర పనులను ఉపాధ్యాయులపై రుద్దటం అన్యాయ మని అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకొని ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి పాఠశాల బలోపేతం, విద్యారంగ పరిరక్షణకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వడ్లానా జయప్రకాష్, మండల ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, వి.రమణ నాయక్, అనిల్, ఎస్టీయూ రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర-రెంటచింతల : విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ క్రీడలకు తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని, అప్పుడే ప్రతిభ కలిగిన క్రీడాకారులు వెలుగు లోకి వస్తారని స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ రెవ.ఫాదర్ గోవిందు బాలస్వామి అన్నారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో రెంటచింతల మండల స్థాయి అండర్-14, అండర్-17 ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ ఆటల పోటీలలో సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాలకు చెందిన విశేష ప్రతిభ కనబరిచిన 26 మంది. బాలబాలికలను మండల స్థాయి జట్లకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దుర్గా ప్రసాద్, పీఈటీలు కత్తి రవి, బ్రహ్మయ్య, కె.సురేష్, విద్యాసాగర్, సుభాని, ఉపాధ్యాయులు ఎస్.కమల, పాపారావు, శ్రీనివాసరావు, జయపాల్‌రెడ్డి, శౌరయ్య, సుధాకర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

బాలికలకు పోషకాహారం అందటం లేదు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఈ నెల 11న జరగనున్న అంతర్జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని స్థానిక బ్రాడీపేటలోని బండ్లమూడి హనుమాయమ్మ జూనియర్ బాలికల కాలేజీ నందు అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా నాజ్ సెంటర్‌లోని పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అఫ్జల్ బేగం మాట్లాడుతూ ఆడపిల్లలు వివక్షతకు లోనవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వారికి సరైన పోషకాహారం అందడం లేదని, తద్వారా రక్తహీనతకు లోనై అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. బాల్య వివాహాలు కూడా అనారోగ్య పరిస్థితికి కారణమవుతుందని, మంచి పౌష్టికాహారం తీసుకోవడం, జంక్ ఫుడ్స్‌కి దూరంగా ఉండడం, ప్రతిరోజు వ్యాయామం చేయడం, ఆరోగ్యం, చదువు పట్ల శ్రద్ధ వహించడం వల్ల ఆడపిల్లలు అన్ని రంగాలలో ఎదుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ వైస్ ప్రిన్సిపల్ కెఎస్ఆర్ మూర్తి, హెల్త్ ఎడ్యుకేటర్ ఇస్మాయిల్, సూపర్ వైజర్ అన్నపూర్ణ, ఆరోగ్య కార్యకర్త వరలక్ష్మి, ఆశా కార్యకర్త బిందు మాధవి, డేటా ఎంట్రీ ఆపరేటర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 25వ డివిజన్‌లో రోడ్లు, డ్రెయిన్‌లు, కల్వర్టుల నిర్మాణం కోసం రూ.1.80 కోట్ల వ్యయంతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు గురువారం నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యే గళ్ళా మాధవి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. వర్షాకాలం కారణంగా కొంతమంది ప్రజలు ఇబ్బంది పడుతున్నప్పటికీ, అన్ని పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజల సౌకర్యం కోసం అందుబాటులోకి తీసుకురావడమే మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. ఎక్కడైనా పనుల్లో నాణ్యత లోపిస్తే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పోస్టులు భర్తీ చేయాలి: ఎస్టీయూ

విశాలాంధ్ర-రెంటచింతల : మండలంలో ఖాళీగా ఉన్న 61 పోస్టులను భర్తీ చేయాలని ఎస్టీయూ మండలాధ్యక్షురాలు బేబీరాణి కోరారు. గురువారం జరిగిన యూనియన్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 13న నూతనంగా భాధ్యతలు చేపట్టనున్న టీచర్ల కౌన్సిలింగ్‌లో 37 పోస్టులే ఖాళీగా ఉన్నట్లు విద్యాశాఖాధికారులు ప్రకటించడం అన్యాయమన్నారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని ఐదు మండలాలలో ఖాళీ పోస్టులు భర్తీ జరిగేలా దృష్టి సారించాలని కోరుతున్నట్లు తెలిపారు. సమావేశంలో లేళ్ల శ్రీనివాసరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-అమరావతి : ప్రతిఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని, గర్భిణీలకు పోషకాహారం అందించడంలో ఆర్తిమల్ల రమేష్ సహకారం మరువలేనిదని అమరావతి సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ వెంపటి రవికుమార్ అన్నారు. అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి స్కానింగ్, వివిధ రకాల వైద్య పరీక్షలను చేయించుకునేందుకు పలు గ్రామాల నుంచి వచ్చే గర్భిణీలకు గురువారం జనచైతన్య సమితి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు ఆర్తిమల్ల రమేష్ సహకారంతో పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ గర్భిణీలు ఆరోగ్యంగా ఉండాలంటే బలమైన పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. ఆర్తిమల్ల రమేష్ మాట్లాడుతూ పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ స్ఫూర్తితో వివిధ గ్రామాల నుంచి వచ్చే గర్భిణీలకు బలమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు ముందుకొచ్చానన్నారు. కార్యక్రమంలో పెదకూరపాడు నాగార్జునసాగర్ కెనాల్స్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, సామాజిక ఆరోగ్య కేంద్రం డైరెక్టర్ బొబ్బాల సౌజన్య, తెలుగు రైతు జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి పరుచూరి పూర్ణచంద్రరావు, జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు, కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు, కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అమరావతి : శైవక్షేత్రాలలో అగ్రగామిగా వెలుగొందుతున్న అమరావతిలో కొలువుతీరి ఉన్న శ్రీ బాల చాముండిక సమేత అమరేశ్వర స్వామి వారి దేవాలయ అభివృద్ధి కోసం దేవదాయ ధర్మదాయ శాఖలతోపాటు కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధిలో దేవాలయ పాలక మండలి సభ్యులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఆలయ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలని పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అన్నారు. గురువారం శ్రీ బాల చాముండిక సమేత అమరేశ్వర స్వామి ఆలయంలో ఆలయ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రసంగించారు. వంశ పారంపర్యంగా అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న రాజా వాసిరెడ్డి మురళీకృష్ణ ప్రసాద్, పీసపాటి నాగేశ్వర శర్మ, వడ్లమూడి శివ పార్వతి, మేకల శివశంకర్, గంటా పున్నారావు, ఆళ్ల వీరబాబు, నాదెండ్ల శ్రీదేవి, సూరేపల్లి అనూష, పోలిశెట్టి వెంకట సత్యనారాయణ, మేడ వెంకటరమణ, ఎం.ఉషారాణిలను పాలకమండలి సభ్యులుగా ఎమ్మెల్యే ప్రకటించి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధిలో రాష్ట్రంలో ప్రథమ శ్రేణిలో అమరావతి అమరేశ్వర స్వామి దేవాలయాన్ని తీర్చిదిద్దేందుకు పాలకమండలి సభ్యులు కృషి చేయాలని కోరారు. రానున్న కార్తీకమాసం సందర్భంగా నెలరోజుల పాటు జరిగే కార్యక్రమాలను రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే జానీ, కన్నదార వసంతరావు, దేవదాయ ధర్మాదాయ అధికారులు, ఆలయ సహాయ కమిషనర్ కె.రేఖ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోనే నెంబర్ వన్ బ్లోసంస్ బిజీ బర్డ్స్ ప్రి స్కూల్

విశాలాంధ్ర - మచిలీపట్నం : పిల్లలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఆలోచనలతో బ్లోసంస్ బిజీ బర్డ్స్ ప్రి స్కూల్ స్థాపించానని సంస్థ వ్యవస్థాపకురాలు కన్య అన్నారు. గురువారం స్థానిక బ్లోసంస్ బిజీ బర్డ్స్ ప్రి స్కూల్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గత 18 సంవత్సరాల నుంచి మచిలీపట్నంలో బ్లోసం బిజీ బర్డ్స్ ప్రి స్కూల్ దిగ్విజయంగా నిర్వహించడం జరుగుతుందని నేడు రాష్ట్రంలోనే నంబర్ వన్ స్కూల్ గా అభివృద్ధి చేశామని ఆమె తెలిపారు.అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ ప్రిన్సిపాల్స్ (ఏఐపి) కాన్ఫిడరేషన్ ఆఫ్ క్వాలిటీ ఇన్ ఎర్లీ చైల్డ్ ఉడ్ ఎడ్యుకేషన్ (సి క్యు- ఈసీసీఈ) వారు నిర్వహించిన ఎర్లీ చైల్డ్ఉడ్ ఎడ్యుకేషన్ ఎక్సెంట్ అవార్డ్ కోసం దేశం మొత్తం మీద 33,000 ప్రీస్కూల్స్ పోటీ చేయగా, మా బ్లోసం బిజీ బర్డ్స్ ప్రి స్కూల్ ఎన్నిక అయినందుకు సంతోషంగా ఉన్నదని ఆమె అన్నారు.188 రకాల ప్రశ్నలు కి పోటీ నిర్వహించారని,వాటిలో గెలుపొందడం ఆనందంగా ఉందని ఆమె అన్నారు. అలాగే మా స్కూల్ కరికులం, ఎంబి యన్స్,హొలిస్టిక్ డెవలప్మెంట్, సేఫ్టీ అండ్ హైజిన్, పేరెంట్స్తో కలుపుగోలు లాంటి అంశాలలో ప్రత్యేకమైన గుర్తింపు పొందామన్నారు. ఈ నెల 5 వ తేదీన ఢిల్లీ లో అవార్డ్,బెస్ట్ ప్రి స్కూల్ బ్యాడ్జ్ తీసుకున్నామని, ఈ అచివమెంట్ కి ప్రోత్స హించిన పేరెంట్స్ ,మా ఫ్యామిలీ మెంబర్స్కి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన

విశాలాంధ్ర - పెదపారుపూడి : దేశవ్యాప్తంగా తక్కువ జీఎస్టీ రేట్లు వర్తిస్తాయని రోజువారి ఉపయోగించే వస్తువులపై జీఎస్టి 0 శాతం నుండి 5 శాతం వరకు, సాధారణ మందులకు 12 శాతం నుంచి 5 శాతం వరకు తగ్గింపు, ప్రాణ రక్షక మందులకు పూర్తిస్థాయిలో 0 శాతం జీఎస్టీ తొలగించినట్లు జీఎస్టి డిప్యూటీ కమిషనర్ సునీత గురువారం అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జీఎస్టి పై అవగాహన సమావేశం డిప్యూటీ ఎంపీడీవో వంగ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం గ్రామ వీధులలో జీఎస్టీ సవరణపై ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యులు డాక్టర్ శ్రీ వైభవ్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్లు జి. అరుణ కుమారి, ఎం. శివ నాగమణి, పంచాయతీ కార్యదర్శి ఈశ్వర్ కుమారి, హెల్త్ సూపర్వైజర్లు చంద్రశేఖర రావు, అంకిరెడ్డి, మెడికల్ షాప్ యజమానులు, ఎల్ఐసి ఏజెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

రజకులకు బీమా పథకం

ఆంధ్రప్రదేశ్ రజక సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి రామకృష్ణ

విశాలాంధ్ర - గన్నవరం : ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారులకు కేంద్ర ప్రభుత్వం సామాజిక భద్రత భీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆంధ్రప్రదేశ్ రజక సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి రామకృష్ణ తెలిపారు. గురువారం గన్నవరం రజక సేవ సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రజకులకు బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని దీనిలో స్త్రీ పురుషులు 25 సంవత్సరాలు దాటిన వర్తిస్తుందని ఈ బీమా పథకం రెండు లక్షలు వరకు వస్తుందని ప్రమాదవశాత్తు మరణించిన అంగవైకల్యం భీమ వర్తిస్తుందని తెలిపారు. స్వచ్ఛందంగా ఉచితంగా రజక సేవ సంఘం సభ్యులకు కల్పించబడుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని రజక సోదరులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపకులు కె తుకుంట్ల సుబ్బారాయుడు రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి రామకృష్ణ సంఘ సభ్యులు పాల్గొన్నారు

12న ఎం జె నాయుడు హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : ప్రముఖ ఎం జె నాయుడు హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ నెల 12 వ తేదీన సూర్యరావుపేటలోని హాస్పటల్ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం జె నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 9 గంటలనుండి ప్రారంభ మయ్యే ఈ శిబిరంలో మోకాళ్లు,కీళ్లు, విరిగిన ఎముకలకు సంబంధించి వైద్య సలహాలు అందిస్తా మని తెలిపారు. అన్ని రకముల చర్మవ్యాధులకు, కండరాల వాపులకు ఫిజియోథెరపీ సేవలు, జలుబు ,దగ్గు,విష జ్వరాలకు సంబంధించిన వైద్య సేవలు డిస్క్ జారుట, వెన్ను పూస సమస్యలకు వైద్యులు సలహాలు సూచనలు అందిస్తారని వివరిం చారు.ఎముకల సాంద్రత (బి ఎం డి) పరీక్షలు చేస్తామని చెప్పారు. ఎక్స్ రే, బిపి ,షుగర్ కు రక్త పరీక్షలు చేస్తామని తెలిపారు.ఈ వైద్య శిబిరాన్ని నగర ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు9985104104ను సంప్రదించాలని సూచించారు.

డీఎస్సీ సెలెక్ట్అయిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - తిరువూరు : పట్టణం శ్రీ వాహిని ఇంజనీరింగ్ కళాశాలలో నూతన డీఎస్సీ సెలెక్ట్ అయిన ఉపాధ్యాయులతో గురువారం శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు సమావేశం నిర్వహిం చారు. సమావేశములో మాట్లాడుతూ ఎన్నో సంవత్స రాల కృషి, సాధించాలి అన్న పట్టుదలతో కష్టపడి డీఎస్సీలో అత్యధిక మార్కుల తో ఉపా ధ్యాయ ఉద్యోగం సాధించడం గర్వకారణం అని అందరికీ ముందుగా శుభాకాంక్షలు తెలియజేసారు. ఎంత ఉన్న తమైన స్థాయిలో ఉన్న వ్యక్తి అయిన ముందు విద్యార్థి దశ నుంచే విద్యను నేర్చు కోవాలి అని అలాంటి విద్యార్థులను తీర్చిదిద్దేది మీరే అని, ఒక వ్యక్తి భవి ష్యత్తు తరగతి లోనే నిర్ణయిం చబడు తుంది అని, కనుక ఉపాధ్యాయులు అంటే రేపటి భావి తరాల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉన్నత మైన వ్యక్తులు అని అభివర్ణిం చారు. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గౌరవ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మొట్ట మొదటి సంతకం మెగా డీఎస్సీ మీదనే పెట్టినారు అని ఎవరూ పూహించని విధముగా తక్కువ కాలములోనే డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 16వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేసాము అని తెలి పారు. తిరువూరు నియోజకవర్గం లో కూడా డీఎస్సీ, పోలీస్ కానిస్టేబు ఆర్ఆర్బి వంటి ఉద్యో గాల కోసం కష్టపడి చదువుకొనే నిరుద్యోగ యువత కోసం డా.బి.ఆర్. అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి ఉచితముగా కోచింగ్ ఇప్పించాము అని తద్వారా 100 మంది వరకు డీఎస్సీ,కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు అని తెలిపారు.భవిష్యత్తులో కూడా గ్రూప్1, గ్రూప్ 2 ఎగ్జామ్స్ కోసం ప్రిపేర్ అయ్యే వారికోసం ఉచితముగా కోచింగ్ ఇస్తామని తెలిపారు.

23న జిల్లాస్థాయి యువజనోత్సవాలు

విశాలాంధ్ర - విజయవాడ : యువతలో కళా నైపుణ్యం, జాతీయభావం పెంపొందించడంలో భాగంగా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన జిల్లాస్థాయి యువజనోత్సవాలు నిర్వహించ నున్నట్లు జిల్లా యువజన సంక్షేమాధికారి యు.శ్రీనివాస రావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడ కొత్తపేట కేబీఎన్ కళాశా లలో యువజనోత్సవాలు నిర్వహించనున్నామని.. 2025, సెప్టెంబర్ 1 నాటికి 15-29 ఏళ్ల వయసు కలిగిన, జిల్లా స్థానికత ఉన్న యువత పోటీల్లో పాల్గొనవచ్చున్నారు. వికసిత్ భారత్ జిల్లా స్థాయి - కల్చరల్ అండ్ ఇన్నోవేషన్ ట్రాక్ విభాగంలో ఫోక్ డ్యాన్స్, స్టోరీ రైటింగ్, పెయింటింగ్, పొయెట్రీ, డిక్లమేషన్, ఇన్నొవేషన్ అంశాల్లో పోటీలు నిర్వ హించ నున్నట్లు తెలిపారు. ఔత్సాహికులు ఈ నెల 22లోపు పేర్లు నమోదు చేసుకోవాలని లేదా వేదిక వద్ద 23వ తేదీ ఉదయం పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు. జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థా యికి, రాష్ట్రస్థాయి విజే తలు, జాతీయస్థాయి పోటీ లకు అర్హత సాధిస్తారన్నారు. పూర్తి వివరాలకు 994 9522694, 9032115987 నంబర్లలో కార్యా లయ పని వేళల్లో సంప్రదించవచ్చని. .శ్రీనివాసరావు తెలిపారు.

మహిమ ఫౌండేషన్ ద్వారా చేయూత

విశాలాంధ్ర - కంచికచర్ల : కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామానికి చెందిన జాల్శ్రీనుకి పక్ష వాతం రావటం వల్ల కాలు, చేయి, నోటి కి రావడం వల్ల పనిచేసుకోలేని పరిస్థితుల్లో తన భార్య జ్యోతి హొటల్ లో పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న విషయం వసంత ద్వారా తెలుసుకున్న మహిమ ఫౌండేషన్ టీమ్ వారి కుటుంబ భారాన్ని పరిశీలించి 3500/- రూపాయల నిత్యావసర సరుకులు, తనకి మందులు నిమిత్తం 4600/- రూపాయలు ఆర్థిక సహాయం చేయటం జరిగింది.ఫౌండేషన్ నిర్వాహకులు సురేష్ మాట్లాడుతూ ఈ ఫౌండేషన్ ద్వారా అనేక మందికి సహాయం చేస్తున్నాము అంటే ఈ ఫౌండేషన్ సభ్యులు అందరి సహాయ సహకారాలతో నే అని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మోదుగు ఆనంద్ ,క్రీస్తు సంఘము సువార్తీకులు మందా శివాజీ, మందా వసంత మొదలైనవారు పాల్గొన్నారు.

కోసూరులో 12 అడుగుల గోంగూర మొక్క

విశాలాంధ్ర - కూచిపూడి : మొవ్వ మండలం కోసూరు గ్రామంలో పామర్రు నియోజకవర్గ సిపిఐ సమితి సహాయ కార్యదర్శి కోసూరు వెంకట అప్పారావు ఇంటి పెరటిలో పెరిగిన గోంగూర మొక్కలు పలువురిని ఆకట్టుకుంటు న్నాయి. పెరటిలో గల మొక్కలు కొన్ని 12 అడుగులు, మరి కొన్ని 15 అడుగుల వరకు పెరిగి గోంగూర ఆకుతో పూలతో ఆకర్షణీయంగా మారాయి.

కోటక్ గోల్డ్ సిల్వర్ ప్యాసివ్ ఎఫ్.ఓ.ఎఫ్.తో రెండు లోహాల సామర్థ్యం

విశాలాంధ్ర - విజయవాడ : కోటక్ మహీంద్రా అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ లిమిటెడ్ (కె.ఎం.ఎ.ఎం.సి.) "కోటక్ గోల్డ్ సిల్వర్ ప్యాసివ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ (ఎఫ్.ఓ.ఎఫ్.)" అనే కొత్త పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఈ ఓపెన్-ఎండెడ్ ఫండ్ ఆఫ్ ఫండ్ పథకం కోటక్ గోల్డ్ ఇ.టి.ఎఫ్., కోటక్ సిల్వర్ ఇ.టి.ఎఫ్. యూనిట్లలో పెట్టుబడి పెడుతుంది. విలువైన ఈ రెండు లోహాల్లో (బంగారం, వెండి) పెట్టుబడి అవకాశాన్ని అందిస్తూ, దీర్ఘకాలిక మూలధన వృద్ధిని సాధించడం ఈ నూతన పథక ముఖ్య లక్ష్యం. ఈ పథకం 2025 అక్టోబర్ 6న ప్రజా చందాకు ప్రారంభమై, అక్టోబర్ 20, 2025న ముగుస్తుంది. బంగారం, వెండి వంటి విలువైన లోహాలు సాంప్రదాయంగా మూలధన నిల్వలుగా ఉపయోగపడ్డాయి. అవి ద్రవ్యోల్బ ణం, కరెన్సీ విలువ తగ్గుదల నుండి రక్షణగా పనిచేశాయి. ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు తమ బంగారు నిల్వలను పెంచుతుండగా, అలాగే పరిశ్రమలలో, పెట్టుబడి రంగంలో వెండి డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, కోటక్ గోల్డ్ సిల్వర్ ప్యాసివ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ (ఎఫ్.ఓ.ఎఫ్.) ఈ ఆస్తి తరగతిలో సమయానుకూలమైన పెట్టుబడి అవకాశాన్ని అందిస్తుంది.

వృద్ధుల కోసం ఎల్వీపీఈఐలో ప్రత్యేక నేత్ర సంరక్షణ కార్యక్రమాలు

విశాలాంధ్ర - విజయవాడ: ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలలో వయోవృద్ధుల నేత్ర సంరక్షణలో భాగంగా అత్యాధునిక నేత్ర వైద్య సేవలు అందిస్తున్నట్టు వృద్ధుల నేత్ర సంరక్షణ విభాగాధిపతి డాక్టర్ అవినాష్ పతేంగే తెలిపారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకుని ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ప్రాంగణంలో ఈనెల 1వ తేదీ నుంచి నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ అవగాహన కార్యక్రమాల ముగింపు సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల కోడె వెంకటాద్రి చౌదరి క్యాంపస్ తో పాటు తమ ఎల్వీపీఈఐ ఇతర క్యాంపస్లలో కూడా ఎల్డర్లీ ఐ కేర్ సెంటర్స్ (ప్రత్యేక వృద్ధుల నేత్ర సంరక్షా కేంద్రాలు) అందుబాటులో ఉన్నాయన్నారు. ఇవి వృద్ధాప్యంలో వచ్చే నేత్ర సమస్యల పట్ల అవగాహన కల్పించి చికిత్సలు అందిస్తాయన్నారు. ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల సంప్రదాయ నేత్ర సంరక్షణను మించి ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క ఇంటిగ్రేటెడ్ కేర్ ఫర్ ఓల్డర్ పీపుల్ (ఐసీఓపీఈ) అంది పుచ్చుకుని నేత్ర సంరక్షణలో సమగ్రతను సాధించిందని గుర్తు చేశారు.ఈ ఏడాది జనవరిలో ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ప్రత్యేకంగా శిక్షణ పొం దిన ఆప్తాల్మిక్ నర్సింగ్ అసిస్టెంట్లు ద్వారా ఐసీఓపీఈ స్క్రీనింగ్ పరీక్షలు ప్రారంభించిందన్నారు. సరళమైన నిర్మాణాత్మక పరికరాలను వినియోగించి ఆప్తాల్మిక్ నర్సింగ్ అసిస్టెంట్లు (ఓ ఎన్ ఏ లు) వృద్ధాప్యంలో కలిగే జ్ఞాపక శక్తి లోపాలు, పోషకాహార లోపం, వినికిడి లోపం, దృష్టి లోపం, నిరాశ వంటి ముందస్తు సమస్యలను గుర్తించి సకాలంలో సరైన చికిత్సను సూచించటం జరుగుతుందని చెప్పారు. ఈ కేంద్రాలలో ఫాల్ ప్రివెన్షన్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ లను ఏర్పాటు చేసి, సాధారణంగా స్నానాల గది, మెట్ల పైన జారి పడటం వలన సంభవించు గాయాలు గురించి తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కలిగిస్తుందన్నారు. వృద్ధుల స్నానం కొరకు షవర్ కుర్చీలు హ్యాండ్ షవర్లు ఏర్పాటు, మెట్లు దిగటానికి రెండు వైపుల రెయిలింగ్ ఏర్పాటు, బాగా కనిపించటానికి ఎల్ ఈ డీ లైటింగ్, జారుటకు వీలులేని ఫ్లోరింగ్, వాకింగ్ స్టిక్స్ (చేతి కర్ర) వాడటం, వ్యాయామం చేయటం, క్రమం తప్పకుండా పరీక్షలు, ఫిజియోథెరపీ, నేత్ర వ్యాధుల పైన అవగాహన కలిగించే సదస్సులు నిర్వహించమని అన్నారు. ఎల్వీపీఈఐ యట్ ది హోమ్ సేవలను కూడ కదలలేని రోగులకు అందిస్తున్నట్టు తెలిపారు.

పవర్ లిఫ్టింగ్,వెయిట్ లిఫ్టింగ్‌లో బాలికల హవా

విశాలాంధ్ర - తిరువూరు : బాలికల విభాగంలో పవర్ లిఫ్టింగ్,వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు గురువారం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు శాలువాతో సత్కరించి అభినందించారు. విద్యార్థులు ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ లో పవర్ లిఫ్టింగ్,వెయిట్ లిఫ్టింగ్ ప్రతిభ అక్టోబర్ 7 తారీకున చిలకల్లు జెడ్పిటిసి హై స్కూల్ జరిగిన స్కూల్ గేమ్ అండర్ 17 బాల బాలికలు ఉమ్మడి కృష్ణాజిల్లా పవర్ లిఫ్టింగ్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో నాగార్జున జూనియర్ కాలేజీ విద్యార్థి వి సువర్ణ 43 కేజీల విభాగంలో 222 కిలోల బరువు ఎత్తి ప్రథమ స్థానం కైవసం చేసుకొని యున్నారు.అలాగే మరో విద్యార్థి శ్రీ చైతన్య స్కూల్ టీ ఇంజిల 69 కేజీల విభాగంలో 197 కేజీల బరువు ఎత్తి ప్రథమ స్థానం కైవసం చేసుకొనియు న్నారు అలాగే నాగార్జున జూనియర్ కాలేజీ విద్యార్థి వి గణేష్ 49 కేజీల విభాగంలో వెయిట్ లిఫ్టింగ్ లో 92 కేజీల బరువుని ఎత్తి ప్రథమ స్థానం కైవాసం చేసుకు న్నారు.ఈ విద్యార్థులు రేపు జరగబోయే రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్ పవర్ లిఫ్టింగ్ వెయిట్ లిఫ్టింగ్ ఎంపికైన సందర్భంగా విద్యార్థులను రెవెన్యూ డివిజనల్ అధికారి కె. మాధురి, మున్సిపల్ కమిషనర్ మనోజ,మున్సిపల్ చైర్ పర్సన్ కె నిర్మల, ఎన్టీఆర్ జిల్లా పవర్ లిఫ్టింగ్ జిల్లా గౌర అధ్యక్షులు నాగు బండి విశ్వేశ్వర రావు,జిమ్ కోచ్ మల్లేశ్వర రావు, ఆంధ్ర ప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అధ్యక్షులు గంటా వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుల బి వెంకట్‌రావు విద్యార్దులను అభినందించారు.

విషపు ఎర తయారీతో ఎలుకలను నివారించవచ్చు

విశాలాంధ్ర - కంచికచర్ల : రైతులకు సాముహిక పద్ధతిలో విషపు ఎరను తయారుచేసి పొలంలో ఉంచడం ద్వారా ఎలుకలను సామూహికంగా నియంత్రించి వరిలో అధిక దిగుబడులు పొందవచ్చని కంచికచర్ల మండల వ్యవసాయ అధికారి కె. విజయ్ కుమార్ తెలిపారు.కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామంలో మండల స్థాయి సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమంలో రైతులకు ఎలుకల నియంత్రణకు కావాల్సిన విషపు ఎర తయారీ విధానం వివరించడం జరిగింది. రైతులకు ఎర్రను పొలంలో పెట్టడం కోసం పంపిణి చేయటం జరిగింది. విషపుఎర కోసం బియ్యం 98శాతం, వేరుశెనగ నూనె 2శాతం, ఎలుకల మందు 2శాతం బ్రోమోడియోలిన్ 0.25శాతం మిశ్రమం కలుపుకోవాలన్నారు. ఒక కేజీ విషపు ఎర్ర తయారి కి 960 గ్రాముల బియ్యం, 20 గ్రాముల సెనగ నూనె, 20 గ్రాముల బ్రమోడియోలైన్ అవసరం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు సాముహిక పద్ధతిలో ఎలుకలను నియంత్రించి వరిలో అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. విజయ్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు సాయినాథ్, గొట్టుముక్కల సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

జీఎస్టీపై విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర - కూచిపూడి : మొవ్వక్షేత్రయ్యప్రభుత్వ జూనియర్ కళాశాలలో సూపర్ జిఎస్టి, సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను "మానవ వనరుల అభివృద్ధి-డిజిటల్ సాధికారత అంశంపై"వకృత్వపోటీలను జి.ఎస్.టి 2.0 వలన కలిగే లాభాలు అంశంపై నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానం పొందిన విద్యార్థినివిద్యార్థులకు ప్రిన్సిపాల్ డి. సత్యనారాయణ ఆధ్వర్యంలో బహుమతులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి. సత్యనారాయణ, అధ్యాపకులు రంగ నాయకులు, విజయ భేరి, శ్రీనివాస్, గోపి, విద్యార్థులు పాల్గొన్నారు.

భారత ఆర్థిక వ్యవస్థపై జీఎస్టీ 2.0 ప్రభావంపై వర్క్ షాప్

విశాలాంధ్ర - కూచిపూడి : జిఎస్టి 2.0 సంబంధించి ప్రభుత్వం అనేక రాయితీలు ఇచ్చిందని, హెల్త్ ఇన్సూరెన్స్, గ్రూప్ ఇన్సూరెన్స్‌కు సంబంధించి ఎలాంటి పనులు లేవని ఐఆర్ఎస్ అడిష నల్ కమిషనర్ డాక్టర్ దొంతి గాంధీ (హైదరా బాద్) పేర్కొన్నారు. కృష్ణా యూనివర్సిటీ పరిధిలోని మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాలలో ఎక నామిక్స్, కామర్స్ విభాగాల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన"భారత ఆర్థిక వ్యవస్థపై జి.ఎస్.టి 2.0 ప్రభావం"అనే అంశంపై ఆయన విద్యార్థుల నుద్దేసించి ఆన్లైన్లో మాట్లాడి దీనికి సంబంధించిన పలు వివరాలను విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాధవి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి శివ నాగేశ్వరరావు, జి కరుణ శ్రీ, డాక్టర్ జి సురేష్ బాబు, డాక్టర్ ఎల్ వి కృష్ణారావు, డాక్టర్ ఎం సుందరరావు, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఆనంద్ కుమార్, ఆర్ఎస్ సత్యనారాయణమూర్తి, కెప్టెన్ ఆర్ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామ చిత్రపటం పై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - ఘంటసాల : గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్ర మైన, ఘంటసాల, తాడేపల్లి, ఘంటసాల పాలెంలో రైతులు వ్యవసాయ రంగంలో చేపడుతున్న సాగు పద్ధతులపై వస్తున్న సాంకేతిక మార్పులు, లాభసాటి వ్యవసాయం తదుపరి అంశాలను వివరించారు. శ్రీ బాల పార్వతీ సమేత జలదీశ్వర స్వామి ఆలయ పరిసరాలలో తాడేపల్లి గ్రామంలో రంగవల్లులతో గ్రామ స్వరూపాన్ని, గ్రామాలలో ఎక్కువ విస్తీర్ణం లో సాగు చేసే పంటలు, స్థాపించబడిన సంస్థలు, గ్రామము, వ్యవసాయ భూముల విస్తరణ, గ్రామ పటం, సీజనల్ క్యాలెండర్, మోబిలిటీ మ్యాప్, టైమ్ ట్రెండ్ ఇలా గ్రామం గురించి వివిధ అంశాలను రంగవల్లులతో అందంగా చిత్రీకరించి రైతులకు వివరించారు. విద్యార్థినులకు అభినందనలు తెలియచేస్తూ గ్రామంలో రైతులు చేపట్టే సేద్య పద్ధతులను నేరుగా తెలుసుకోవాలని, పరిశోధనలో వెలువడినటువంటి సాంకేతిక సమాచారాన్ని రైతులకు అందచేయాలని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త డాక్టర్ సుధారాణి సూచించారు. కెవికె శాస్త్రవేత్తలు రేవతి, నవీన్, వెంకటలక్ష్మి, మాజీ జెడ్పీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి రామకృష్ణ, పరుచూరి సుభాష్ చంద్ర బోస్, ఐనపూడి విజయ కుమార్, ఘంటసాల, తాడేపల్లి గ్రామాలలో అభ్యుదయ రైతులు బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వాహనం నడిపిన వ్యక్తి... ఒకరు మృతి

నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించిన న్యాయస్థానం

విశాలాంధ్ర - మంగళగిరి : మంగళగిరి మండలం నవులూరు గ్రామంలో 7వ తేదీ రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందగా, మంగళగిరి గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.ఈ కేసులో నిందితుడిని కోర్టులో హాజరుపరచగా మంగళగిరి న్యాయస్థానం అతనికి 14 రోజుల రిమాండ్ విధించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పున్న శంకర్రావు(55) అనే వ్యక్తి ఆ రాత్రి సుమారు 9 గంటల ప్రాంతంలో కర్రీస్ కోసం బయటకు వచ్చి రోడ్డు మార్జిన్ వద్ద నిలబడి ఉన్నాడు. అదే సమయంలో మంగళగిరి పట్టణం వైపు నుంచి గమల్లపల్లి రాంబాబు అనే ఆటో డ్రైవర్ తన టాటా మ్యాజిక్ వాహనాన్ని మద్యం సేవించి నిర్లక్ష్యంగా నడుపుతూ అక్కడ ఉన్న పున్న శంకర్రావును ఢీకొట్టాడు. తలకు తీవ్రగాయాలు కావడంతో పున్న శంకర్రావు అక్కడికక్కడే మృతి చెందాడు. పక్కనే ఉన్న రాఘవ సాయికుమార్‌కు గాయాలు కాగా, మంగళగిరి పట్టణానికి చెందిన నందు, పెదకాకానికి చెందిన గుండు శ్రీరామమూర్తి అనే వ్యక్తిని కూడా ఆటో ఢీకొట్టినట్లు తెలిపారు. మొదటి దర్యాప్తులో నిందితుడు మద్యం సేవించి వాహనం నడిపినట్లు తేలడంతో అతనిపై తీవ్ర నేరాల కింద కేసు నమోదు చేసినట్లు గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ తెలిపారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి, న్యాయస్థానం ముందు హాజరపరచగా అతనికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు కోల్పోతున్నందున, ఇటువంటి నిర్లక్ష్య ప్రవర్తనకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకట్ హెచ్చరించారు.

ధ్యాన మహాయజ్ఞంను విజయవంతం చేయండి

రమణ మహర్షి పిరమిడ్ ధ్యాన క్షేత్రం

విశాలాంధ్ర - గుడివాడ : ఈ నెల 10,11,12 తేదిలలో నిర్వహించే ధ్యాన మహా యజ్ఞం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని శ్రీ రమణ మహర్షి పిరమిడ్ ధ్యాన క్షేత్రం నిర్వాహకురాలు రాజకుమారి తెలిపారు. గురువారం స్థానిక రాజేంద్రనగర్ లోని కార్యాలయంలో రాజకుమారి విలేకర్లుతో మాట్లాడుతూ గుడివాడ పరిసర ప్రాంతాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని నిర్వహించే సామూహిక యజ్ఞంలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వాణి, డా॥ మలిరెడ్డి రవిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025 పార్ట్-1

విశాలాంధ్ర - విజయవాడ : నిరంతరం ప్రేక్షకులకు వినోదం అందిస్తూ రెండు దశాబ్దాలుగా విజయవంతంగా కొనసాగుతున్న ఛానల్ జీ తెలుగు. అచంచలమైన అంకిత భావంతో అలరిస్తూ ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టడంలో జీ తెలుగు ఎదుగుదల కొనసాగుతూనే ఉంది. ప్రతి ఏటా ఘనంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈ సంవత్సరం 'వసుధైవ కుటుంబం' నేపథ్యంతో మరింత వైభవంగా జరుగనుంది. జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025 పార్ట్-1, రెడ్ కార్పెట్ పై బుల్లితెర తారలు, వెండితెర ప్రముఖుల సందడి అక్టోబర్ 10, శుక్రవారం సాయంత్రం 5 గంటలకు, ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం మొదటి భాగం అక్టోబర్ 11, శనివారం సాయంత్రం 5 గంటలకు జీ తెలుగులో ప్రసారమవుతుంది. జీ తెలుగు ఇరవై సంవత్సరాల ప్రస్థానాన్ని ప్రతిబింబించేలా ఈ ఏడాది జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025 వేడుకలో టాలీవుడ్ తారలు, ప్రముఖులు, బుల్లితెర నటీనటులు, ప్రత్యేక అతిథులు సందడి చేయనున్నారు.

క్రీస్తు ప్రేమను పొందాలి

విశాలాంధ్ర - దుర్గి : ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధనలను అనుసరించి ప్రభువు ప్రేమను పొందాలని క్రీస్తు సంఘం బ్రదర్ జి.అంబేద్కర్ సువార్త ప్రకటించారు. దుర్గిలో ఉన్న క్రీస్తు సంఘం చర్చిలో గురువారం క్రీస్తు సంఘ సువార్తికుడుగా కందుకూరి అక్కులు నియమించబడిన సందర్భంగా ఏర్పాటు చేసిన సువార్త కూటికలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేసి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రదర్స్ ప్రవీణ్, మేడి యాకోబు, నారాయణ, ఎ.జాన్, ప్రభు కుమార్, ఏలీయా, కిన్నెర లూకా, కె.కోటయ్య, అందుగుల రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వైద్యుడు డాక్టర్ ముద్దన హనుమంతరావు గ్రంధావిష్కరణ సభ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రొఫెసర్ వెన్నిశెట్టి సింగారావు సంపాదకులుగా వెలువరించిన "ప్రజల వైద్యుడు డాక్టర్ మదన హనుమంతరావు" గ్రంధావిష్కరణ సభ అక్టోబర్ నెల 26వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం శ్రీ పద్మావతి కల్యాణ వేదికపై నిర్వహిస్తున్నట్లు భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపకులు బొల్లేపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. సభాధ్యక్షులుగా మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ యలమంచిలి శివాజీ, జ్యోతి ప్రకాశనం దేవస్థానం అధ్యక్షులు చిటిపోతు మస్తానయ్య, విశిష్ట అతిథిగా మాజీ పార్లమెంటు శాసనసభ సభ్యులు కరణం బల రామకృష్ణమూర్తి, గౌరవ అతిథిగా మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తదితరులు పాల్గొంటారన్నారు. డాక్టర్ ముద్దన హనుమంతరావుతో సన్నిహిత సంబంధాలు, స్నేహ బాంధవ్యాలు కలిగిన వారంతా ఈ పుస్తకావిష్కరణ సభలో పాల్గొని విజయ వంతం చేయాలని బొల్లేపల్లి సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో కోరారు.

అమ్మవారి హుండీ ఆదాయం రూ.50,17,019

విశాలాంధ్ర - దుర్గి : మండల పరిధిలోని నిదానంపాడులో వేంచేసియున్న శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి హుండీ కానుకలు లెక్కించగా రూ.50,17,019ల ఆదాయం వచ్చినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి కె.ఆది శేషనాయుడు తెలిపారు. ఆలయ ముఖ మండపంలో గురువారం అమ్మవారికి భక్తులు 82 రోజుల పాటు దర్శించుకుని హుండీల్లో సమర్పించిన కానుకలు, ముడుపులను దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు, పర్యవేక్షణ అధికారిగా శ్రీ జగన్నాథ స్వామి గ్రూపు దేవస్థానములు సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి టి.సుభద్ర పర్యవేక్షణలో దేవస్థానం సిబ్బంది భక్తులు లెక్కింపు నిర్వహించారు. బ్యాంకు అధికారులు దేవస్థానం వద్దకు వచ్చి నగదును లెక్కించుకుని వచ్చిన మొత్తాన్ని అమ్మవారి ఖాతాలో జమచేసి రశీదును ఆలయ అధికారులకు అందజేశారు.

జస్టిస్ గవాయిపై దాడిని ఖండించండి

విశాలాంధ్ర - తాడేపల్లి : దేశ అత్యున్నత పదవిలో ఉన్న చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయిపై జరిగిన దాడిని ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, అభ్యుదయవాదులు ఖండించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) రాష్ట్ర కార్యదర్శి ఆండ్రా మాల్యాద్రి కోరారు. గురువారం తాడేపల్లి పట్టణంలోని ప్రకాష్ నగర్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు కేవీపీఎస్ ఆధ్వర్యంలో జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మనువాద భావజాలం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. కోర్టులో ఒక మతోన్మాది ఆ విధంగా వ్యవహరించడం వెనుక ఆర్ఎస్ఎస్ తదితర మతతత్వవాదుల అండ దాగుందని విమర్శించారు. ప్రజాస్వామ్యవాదులు, అంబేద్కర్‌వాదులు, అభ్యుదయవాదులు జస్టిస్‌పై దాడిని తీవ్రంగా ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూరుగ వెంకటేశ్వర్లు, వేముల దుర్గారావు, బి.ప్రభాకర్, వి.శాస్త్రి, ఎన్.దుర్గారావు, ఎమ్మెల నరసింహారావు, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్లు

- జిందాల్ , ఆంటోనీ లారాలతో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఒప్పందం..
- వివరాలను వెల్లడించిన ఛైర్మన్ పట్టాభి

విశాలాంధ్ర -విజయవాడ: దేశంలో మరే ఇతర రాష్ట్రం లో లేని విధంగా ఒక్క రాష్ట్రం లోనే చెత్త నుంచి విద్యుత్ తీసే రెండు ఎనర్జీ ప్లాంట్స్ ఉన్నాయని ఇపుడు వాటికి తోడు మరో నాలుగు ప్లాంట్లు ఏపీ లో ఏర్పాటు కావడం గర్వించదగ్గ విషయమని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ కొమ్మా రెడ్డి పట్టాభిరామ్ అన్నారు. విజయవాడలోని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కార్యాలయం వేదికగా నూతనంగా ఏపీలో ఏర్పాటు కాబోతున్న నాలుగు వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు సంబంధించి జరిగిన ఒప్పంద కార్యక్రమంలో పట్టాభి రామ్ పాల్గొన్నారు. చెత్త మీద పన్నువేసిన గత చెత్త ప్రభుత్వం రాష్ట్రంలో 85 లక్షల టన్నుల చెత్తని వదిలి వెళ్లిందని ఆ చెత్తని ముందు నుంచి చెప్పినట్టుగానే అక్టోబర్ 2 గాంధీ జయంతి, స్వచ్ఛ దివస్ నాటికి బయో మైనింగ్ ద్వారా క్లియర్ చేయడం జరిగిం దని మిగిలిన 20 లక్షల టన్నుల లెగసి వేస్ట్ కూడా ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి క్లియర్ చేసి ఆంధ్రప్రదేశ్ ని డంపింగ్ యార్డు రహితంగా మార్చే దిశగా ప్రభుత్వం వేగం గా అడుగులు ముందుకు వేస్తోం దని పట్టాభిరామ్ స్పష్టం చేసారు . ప్రస్తుతం గుంటూరు, విశాఖపట్నంలో జిందాల్ సంస్థ ఏర్పాటు చేసిన రెండు చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్ల ద్వారా ఘన వ్యర్థాలను విద్యుత్ రూపంలోకి మారుస్తున్నారని పట్టాభి రామ్ తెలిపారు. జరుగుతుందని అందులో భాగంగానే నాలుగు ప్లాంట్లు ఏర్పాటుకి సంబంధించి ఈ రోజు "జిందాల్" సంస్థ ఏపీ ప్రెసిడెంట్ చారి, అతని ప్రతిని ధుల బృందం అలాగే "ఆంటోనీ లారా" ఏజెన్సీ ఎండి జోస్ ఆంటోనీ లారా ప్రతి నిధుల బృందం పూణే వారితో ఒప్పందం చేసుకొందని పట్టాభిరామ్ తెలి పారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి తో పాటు ఇతర ఉన్నతోద్యోగులు "జిందాల్" ,"ఆంటోనీ లారా" ఏజెన్సీలకి సంబంధించిన ప్రతినిధులు పాల్గొన్నారు.

భారతీయ విద్యార్థులపై జరుగుతున్న దాడులపై కేంద్రం స్పందించాలి

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : భారతీయ విద్యార్థులపై జరుగుతున్న దాడులపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్.వెంకటరత్నం కోరారు. ఈ మేరకు గురువారం అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో 'అమెరికన్ డ్రీమ్ ఒక పీడ కలగా మారనున్నదా' అన్న అంశంపై పాల్గొన్నవారు మాట్లాడారు. భారతీయ విద్యార్థులపై పెరుగుతున్న నేరాలు, జాతి వివక్ష దాడులు, వారి భద్రతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని, ఈ దాడులపై కేంద్రం మౌనంగా ఉండటం సహించరానిదన్నారు. అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో ఒక భారతీయ మేనేజరును అత్యంత కిరాతకంగా శిరచ్ఛేదం చేసిన ఘటన, మాస్టర్ డిగ్రీ చదువుతున్న ఒక తెలుగు దంత వైద్యుడిని గ్యాస్ స్టేషన్‌లో కాల్చి చంపిన విషాద ఘటనలను కేవలం వార్తలుగా చూడరాదని, అమెరికాలో నివసిస్తున్న భారతీయ వలసదారుల ప్రమాదకర పరిస్థితులకు ఈ సంఘటనలు నిలువుటద్దం అన్నారు. ఎన్ఆర్ఐ పేరెంట్స్ సంఘం అధ్యక్షుడు సిరసపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తుపాకులు సులభంగా లభించే సమాజంలో ఆత్మరక్షణకు పరిమిత అవకాశాలున్న భారతీయ విద్యార్థులు ఎంత బలహీనంగా ఉన్నారో అమెరికాలో జరుగుతున్న విషాద ఘటనలు స్పష్టం చేస్తున్నాయన్నారు. విశ్రాంత ప్రిన్సిపల్, విద్యావేత్త ఎస్.రవిబాబు మాట్లాడుతూ భారతీయ సమాజం సంఘటితంగా తమ భద్రతపై గళం విప్పాలని భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో విశ్లేషకులు సింగరయ్య, ఇంజనీర్ ఎన్.సదాశివం, పలువురు ఎన్ఆర్ఐ పేరెంట్స్ పాల్గొన్నారు.

లలితా హాస్పిటల్‌లో 'పక్షవాత అవగాహన మాసం' పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : పక్షవాతంపై అవగాహనతోనే అంగవైకల్యం, మరణాలను తగ్గించ వచ్చని ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ (ఐఎస్ఎ) అధ్యక్షురాలు, ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ పి.విజయ అన్నారు. అక్టోబర్ 29న ప్రపంచ పక్షవాత దినోత్సవం సందర్భంగా లలిత హాస్పిటల్ ప్రాంగణం నందు ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ (ఐఎస్ఎ)ఆధ్వర్యంలో పక్షవాత అవగాహన మాసం పోస్టర్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ వాత్సవ్, డిఎంహెచ్ఓ డాక్టర్ కె.విజయలక్ష్మి, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ గుంటూరు జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ జయప్రకాష్, లలితా హాస్పిటల్ ఎండీ డాక్టర్ పివి రాఘవశర్మ, డాక్టర్ విజయ, ఇతర ప్రభుత్వ వైద్య, జీఎస్టీ అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పక్షవాతం అంటే ఏమిటి ? బిఫాస్ట్ ద్వారా పక్షవాత లక్షణాలను గుర్తించే విధానం..గోల్డెన్ అవర్ (4 గంటల 30 నిమిషాలు) ప్రాధాన్యత..పక్షవాత చికిత్సకు అందుబాటులో ఉన్న ఆధునిక చికిత్సలు గురించి వారు తెలియజేశారు. అనంతరం డాక్టర్ పి.విజయ మాట్లాడుతూ ఐఎస్ఎ అక్టోబర్ నెలను పక్షవాత అవగాహన మాసంగా జరుపుతున్నట్లు తెలిపారు. 'బ్రెయిన్ స్ట్రోక్-టైమ్ టు యాక్ట్'అనేది ఈ సంవత్సరం ఐఎస్ఎ నినాదమన్నారు. పక్షవాతంపై ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం పక్షవాతంపై పూర్తి సమాచారం ఉన్న పోస్టర్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీస్), పట్టణ ఆరోగ్య కేంద్రాలు (యూహెచ్‌సీస్), కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు (సీహెచ్‌సీస్), జిల్లా ఆసుపత్రి, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలలో ప్రదర్శించబడతాయన్నారు. పక్షవాత నిర్ధారణకు అవసరమైన సిటీ స్కాన్ పరీక్షలు, ఐవీ థ్రాంబోలైసిస్ కోసం అవసరమైన క్లాట్ బస్టింగ్ ఔషధాలు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

సృష్టికర్తలు విశ్వబ్రాహ్మణులు : ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : సృష్టికర్త విరాట్ విశ్వ కర్మ, పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వంశస్థులుగా ఉన్న విశ్వ బ్రాహ్మణులు సృష్టికి ప్రతిసృష్టి చేయగల సమర్థులని ఎమ్మెల్యే గల్లా మాధవి పేర్కొన్నారు. నాగ రిక సమాజానికి అవసరమైన అన్ని రకాల పనిముట్లను అందించే విశ్వకర్మలు, విశ్వ బ్రాహ్మణుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందన్నారు. శ్రీగిరి నాగమాంబ వర్ధంతి సందర్భంగా శ్రీ ఆంధ్ర రాష్ట్ర దేశీయ విశ్వబ్రాహ్మణ సమాజం ప్రాంగణంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గల్లా మాధవి మాట్లాడుతూ ప్రధాని మోదీ విశ్వకర్మ జయంతిని జాతీయ పండుగగా ప్రకటించిన నాటి నుండి దేశవ్యాప్తంగా చేతివృత్తుల వారికి ఒక ఆశాదీపంలా వివిధ పథకాల ద్వారా వారి ఎదుగుదలకు అవకాశం ఏర్పడిందని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో వెనుకబడ్డ తరగతులు వారికి వివిధ కార్పోరేషన్లు ఏర్పాటు చేసి బీసీల అభ్యున్నతికి బాటలు వేస్తున్నారన్నారు. విశ్వ బ్రాహ్మణుల సామాజిక, రాజకీయ ఎదుగుదలకు సహకరిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 52వ డివిజన్ కార్పొరేటర్ శ్రీవల్లి, టీడీపీ నాయకులు వెంకటయ్య, దేశీయ విశ్వ బ్రాహ్మణ సమాజం గౌరవాధ్యక్షులు గణపతిరావు, ఉపాధ్యక్షులు నంద వీరప్రసాద్, భద్రయ్య, హేమ సుందర్, శ్రీనివాస్, సుధాకర్ బాబు, పూసపాటి గిరిధరం, కందెపు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి హుండీ ఆదాయం రూ.50,17,019

విశాలాంధ్ర - దుర్గి : మండల పరిధిలోని నిదానంపాడులో వేంచేసియున్న శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి హుండీ కానుకలు లెక్కించగా రూ.50,17,019ల ఆదాయం వచ్చినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి కె.ఆది శేషనాయుడు తెలిపారు. ఆలయ ముఖ మండపంలో గురువారం అమ్మవారికి భక్తులు 82 రోజుల పాటు దర్శించుకుని హుండీల్లో సమర్పించిన కానుకలు, ముడుపులను దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు, పర్యవేక్షణ అధికారిగా శ్రీ జగన్నాథ స్వామి గ్రూపు దేవస్థానములు సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి టి.సుభద్ర పర్యవేక్షణలో దేవస్థానం సిబ్బంది భక్తులు లెక్కింపు నిర్వహించారు. బ్యాంకు అధికారులు దేవస్థానం వద్దకు వచ్చి నగదును లెక్కించుకుని వచ్చిన మొత్తాన్ని అమ్మవారి ఖాతాలో జమచేసి రశీదును ఆలయ అధికారులకు అందజేశారు.

జీఎస్టీపై రోగులకు అవగాహన

విశాలాంధ్ర - దుర్గి : మండల కేంద్రమైన దుర్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు దయానిధి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలపై రోగులకు అవగాహన కల్పించారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కల్పన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం మందుల ధరలను తగ్గించిందని, మెడికల్ షాపులకు వెళ్ళినప్పుడు ధరలు తగ్గించారని అడిగి మందులు తీసుకోవాలని ఆమె తెలిపారు. పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ గత జీఎస్టీ ధరలు సెప్టెంబర్ 22 నుంచి తగ్గిన ధరల రేట్ల వ్యత్యాసాలను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కటకం రాంమోహనరావు, వెలిదండి శ్రీనివాసరావు, మారుగొండ్ల గోపాల్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు, సద్గురు బాబు, హాస్పిటల్ సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర- దాచేపల్లి : ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా కేసానపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు గురువారం మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ అశోక్ మాట్లాడుతూ మంచి ఆరోగ్యంతో పాటు మంచి విద్య వలన కలిగే మానసిక స్థిరత్వం అనే అంశంపై అవగాహన కల్పించారు. పిల్లలు శారీరకంగాను, మానసికంగాను ఆరోగ్యంగా ఉండడం, ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం, ధ్యానం ప్రాముఖ్యత గురించి కూడా సమగ్రంగా వివరించారు. వీటి మూలంగా పిల్లల్లో సానుకూలమైన ఆలోచనలు పెంపొందుతాయన్నారు. ప్రిన్సిపాల్ తోట అరుణ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగిపై దాడి... కేసు నమోదు

విశాలాంధ్ర - యద్దపాడు : మండల పరిధిలోని కారుచోల గ్రామ సచివాలయ మహిళా ఉద్యోగిని గ్రామానికి చెందిన జాజుల పెద్ద తిరుపతయ్య తమ గేదెకు అనారోగ్యంగా ఉందని గురువారం ఇంటికి పిలిచాడు. గేదెను పరిశీలిస్తున్న సమయంలో ఉద్యోగి చేయి పట్టుకొని లాగినట్లు, కేకలు విన్న గ్రామస్తులు రావడంతో వదిలివేశాడని బాధితురాలి ఫిర్యాదుపై యద్దపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.